## ఘనంగా ప్రపంచ ఏనుగుల దినోత్సవం



ఏనుగులకు జూ అధికారులు కేక్, పండ్లును తినిపిస్తున్న జూ సిబ్బంది

**చార్మినార్, ఆగస్టు 12 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులో మంగళవారం ఘనంగా ప్రపంచ ఏనుగుల దినోత్సవం కార్యక్రమం జరిగింది. పలు రకాల కూరగాయలు, పండ్లతో తయారు చేసిన కేక్ కట్ చేసి జూ పార్కులోని వనజ, ఆషా, సీత, విజయ్ ఏనుగులకు తినిపించారు. కేక్, బెల్లంతో తయారు చేసిన రాగి జావ, చెరుకు ముక్కలను నాలుగు ఏనుగులు ఎంతో ప్రీతితో ఆరగించాయి. ఈ కార్యక్రమంలో జూ పార్కు క్యూరేటర్ జె.వసంత, డిప్యూటీ క్యూరేటర్ ఎం.బర్నోబా,వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ ఎంఎ హకీం,అసిస్టెంట్ డైరెక్టర్ వెటర్నరీ డాక్టర్.పి.శ్రీనివాస్, అసిస్టెంట్ క్యూరే టర్లు బి.లక్ష్మణ్,డిప్యూటీ ఆర్ఓ కరుణాకర్,నాజియా తబాసుం, పిఆర్ఓ హనీఫ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

హైదరాబాద్ వార్త



## మరో మూడు రోజులు
# దంచుడే



మూసారాంబాగ్ వద్ద బ్రిడ్జిని అనుకుని ప్రవహిస్తున్న వరద

**10నుంచి 15 సెం.మీ వర్షం కురిసే అవకాశం**
**అత్యవసరమైతేనే బయటకు రావాలని హైడ్రా సూచన**
**ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా జిహెచ్ఎంసి చర్యలు**
**శిథిలావస్థకు చేరిన భవనాల్లోని ప్రజలు వెంటనే ఖాళీ చేయాలని ఆదేశం**
**అనుమతి లేని సెల్లార్‌లను మూసి వేయాలని హెచ్చరిక**
**అధికారులకు కమిషనర్ ఆర్‌వి.కర్ణన్ దిశా నిర్దేశం**

**హైదరాబాద్, ఆగస్టు 12,ప్రభాతవార్త:** భాగ్యనగరంలో బుధవారం నుంచి మూడ్రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైడ్రా వెల్లడించింది. ఈ నెల 13, 14, 15 తేదీల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే సూచనలున్నాయని తెలిపింది. మేడ్చల్ జిల్లాతోపాటు సైబరాబాద్ పరిధిలో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. 10 నుంచి 15 సెం.మీ వర్షపాతం పడుతుందని, కొన్ని ప్రాంతాల్లో 20సెం.మీ వర్షపాతం నమోదయ్యే అవకాశముందని పేర్కొంది. వచ్చే మూడ్రోజులు ప్రజలెవరూ బయటకు రావొద్దని హైడ్రా విజ్ఞప్తి చేసింది. ముప్పు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

**జిహెచ్ఎంసి అప్రమత్తం**

భారీ వర్షాల నేపథ్యంలో శిథిలావస్థకు చేరిన ప్రమాదకర భవనాలు, వాటిలో నివసిస్తున్న వారిని వెంటనే ఖాళీ చేయించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. దీంతోపాటు సెల్లార్‌లలో నీరు నిల్వకుండా తగు భద్రతా చర్యలను టౌన్ ప్లానింగ్ అధికారులు తప్పనిసరిగా క్షేత్ర స్థాయిలో సమీక్షి ంచాలని కోరారు. ఈ మేరకు మంగళవారం కమిషనర్ ఆర్.వి. కర్ణన్, చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్‌లు వెబ్‌ఎక్స్ ద

మిగతా 3లో

## మూసి నదికి పోటెత్తిన వరద
### మూసారాంబాగ్ బ్రిడ్జిపై రాకపోకలు నిలిపివేత

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** గత కొన్నిరోజులుగా హైదరాబాద్‌లో కురుస్తున్న వర్షాలకు మూసీ నదికి వరద పోటెత్తుతున్నది. అదేవిధంగా ఎగువన భారీ వర్షాలతో హిమాయత్‌సాగర్ భారీగా వరద వచ్చి చేరుతున్నది. సాగర్ పూర్తిగా నిండటంతో జలమండలి అధికారులు మూడు గేట్లు ఎత్తి మూసీలోకి నీటిని విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మూసీ ఉధృతంగా ప్రవస్తున్నది. ఈ క్రమంలో మూసారంబాగ్, అంబర్‌పేట బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహిస్తున్నది. దీంతో అప్రమత్తమైన అధికారులు బ్రిడ్జిపై నుంచి వాహనాల రాకపోకలను నిలిపివేశారు. వంతెనకు ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేశారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని సూచించారు. మరోవైపు హిమాయత్‌సాగర్ నుంచి నీటిని విడుదల చేయడంతో.. ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డుపై ఉధృతంగా నీరు ప్రవహిస్తున్నది. దీంతో దానిని పోలీసులు రహదారిని మూసివేశారు. ట్రాఫిక్‌ను దారిమళ్లిస్తున్నారు. ఓఆర్ఆర్ ఎగ్జిట్ 17 వద్దనున్న సర్వీస్ రోడ్డు వైపు వాహనదారులు రావద్దని సూచించారు.

## నేడు.. రేపు స్కూళ్లకు ఒంటి పూట బడులు
### ఇంట్లోంచి బయటకు రావద్దని హైడ్రా కీలక హెచ్చరికలు
### ఐటీ ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ సూచన

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** బంగాళఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో రానున్న మూడ్రోజులు రాష్ట్రంతో పాటు హైదరాబాద్ నగరంలో అతిభారీ వర్షాలు కురవనున్నట్టు వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హైదరాబాద్ వాసులకు హైడ్రా కీలక హెచ్చరికలు జారీ చేసింది. మేడ్చల్ జిల్లాతో పాటు సైబరాబాద్ పరిధిలో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. 10 నుంచి 15 సెం.మీ వర్షపాతం నమోదవుతుందని, కొన్ని ప్రాంతాల్లో 20 సెం.మీ వర్షపాతం నమోదయ్యే అవకాశముందని తెలిపింది. ముఖ్యంగా ముంపు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ నెల 13, 14, 15 తేదీల్లో ప్రజలు అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని, వీలైనంతా వరకు ఇళ్లలోనే ఉండాలని హెచ్చరించింది. ఐటీ ఉద్యోగులంతా వర్క్ ఫ్రమ్ హోమ్ చేసేందుకు ప్రాధాన్యమివ్వాలని కమిషనర్ రంగనాథ్ సూచించారు. కాగా, జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు నేడు, రేపు ఒంటి పూట బడులను మాత్రమే నిర్వహించాలని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## వినాయక మంటపాలకు
# జియో ట్యాగింగ్ తప్పనిసరి
### సిటీ పోలీస్ కమిషనర్ సివి.ఆనంద్



చవితి ఏర్పాట్లపై వర్చువల్‌గా సిటీ పోలీసులతో చర్చిస్తున్న సిపి సివి.ఆనంద్

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసే వినాయక మంటపాలకు తప్పనిసరిగా జియోట్యాగింగ్ చేయాలని సీపీ సివి.ఆనంద్ పేర్కొన్నారు. రాబోయే వినాయక చతుర్థి సందర్భంగా విగ్రహాల స్థాపన, నిమజ్జన ఏర్పాట్లపై మంగళవారం సీపీ సి.వి.ఆనంద్ కమిషనరేట్ పరిధిలోని పోలీసులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ సిటీ పోలీసులు, ఎస్హెల నుండి అడిషనల్ సీపీ వరకు, అందరితోనూ కమిషనర్ వివరంగా చర్చించారు. వినాయక విగ్రహాల స్థాపన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. నిమజ్జనమయ్యే వరకు మండప

మిగతా 3లో

# ఏటా 100 కోట్ల లూటీ




**జిహెచ్ఎంసిలో ఇంటి దొంగలు దోచేస్తున్నారు. అన్నం పెడుతున్న సంస్థకే కన్నం వేస్తున్నారు. ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న జిహెచ్ఎంసిని గట్టెక్కించేందుకు అధికారులు ప్రాపర్టీ ట్యాక్స్ కలెక్షన్‌కు టార్గెట్లు విధించగా.. దానిని కొంతమంది అక్రమార్కులు తమకు అనుకూలంగా మార్చుకుని ఖజానాను కొల్లగొడుతున్నారు. ఆస్తి యజమానులు బల్దియాకు చెల్లించాల్సిన పన్ను ఎగనామం పెట్టడానికి దొడ్డిదారి మార్గాలను చూపిస్తూ అమ్యామ్యాలు చప్పరించేస్తున్నారు.**

**ప్రాపర్టీ టాక్స్‌పేరుతో వసూళ్ల రాజాల స్వాహాకార్యం**
**వాణిజ్య సముదాయాలను గృహ అవసర భవనాలుగా నమోదు**
**కొత్తపేటలోని ఓ షాపింగ్ మాల్‌లో 450 షాపులు**
**నిబంధనల ప్రకారం జిహెచ్ఎంసికి రావాల్సిన పన్ను రూ. 13.6 కోట్లు**
**వసూలు చేస్తున్నది కేవలం రూ. 2.9 కోట్లు**
**పన్ను మినహాయింపు కోసం సిబ్బంది బేరసారాలు**
**అన్ని సర్కిళ్లలోనూ ఇదే తంతు**
**కోట్లలో ఖజానాకు గండి కొడుతున్న అక్రమాలు**
**దుర్వినియోగమవుతున్న సెక్షన్ 213**

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రతి ఆస్తికి ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించాల్సిందే. కమర్షియల్ ఆస్తులు అయితే కమర్షియల్ కేటగిరీలో పన్ను చెల్లించటంతో పాటు అందులోని ప్రతి వ్యాపార సంస్థ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలన్న నిబంధన ఉంది. సిటీలోని 30 సర్కిళ్లలోని సుమారు 19.50 లక్షల ఆస్తుల నుంచి ప్రతి ఏటా సుమారు రూ.2 వేల కోట్ల పైచిలుకు ట్యాక్స్ కలెక్షన్ చేస్తుండగా.. ప్రాపర్టీ ట్యాక్స్ ఇండెక్స్ నెంబర్లకు చెందిన సుమారు 300 డాకెట్లున్నాయి. వీటిలో ఎక్కువ ఆస్తులు గోషా మహల్ సర్కిల్ లోనే ఉన్నట్లు సమాచారం.

ఉదాహరణకు .. కొత్త పేటలోని ఓ షాపింగ్ మాల్‌లో సుమారు 450 వరకు షాపులు న్నాయి. ప్రాపర్టీ ట్యాక్స్ వర్తింపునకు జీహెచ్ఎంసీ విధానంలో ఆస్తులను అసెస్‌మెంట్ చేసి ప్రాపర్టీ ట్యాక్స్ పరిధిలోకి తీసుకురావటం, వార్షిక పన్ను విధించి ఏటా కలెక్షన్ చేసే విధానం అమల్లో ఉంది. దీని ప్రకారం భవన యజమాని ఏటా ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించారా? లేదా? అని ప్రశ్నించటం వరకే ట్యాక్స్ స్టాఫ్‌కు అధికారముండేది. కానీ 213 సెక్షన్‌ను అడ్డం పెట్టుకుని సిబ్బంది ఆయా ఆస్తుల యజమానుల వద్దకు నేరుగా వెళ్లి, భవన నిర్మాణ అనుమతి ప్రతి, నిర్మాణంలో డీవియేషన్స్, అక్యుపెన్సీ సర్టిఫికెట్‌తో పాటు యూసేజీకి సంబంధించిన అన్ని పత్రాలను తనిఖీ చేస్తూ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఒక వేళ రెసిడెన్షియల్ నిర్మించి కమర్షియల్‌గా వినియోగిస్తున్నట్లయితే, అలాంటి ప్రాపర్టీలకు నూరు శాతం ట్యాక్స్‌ను పెంచాలి. ఈ సెక్షన్ 213 అమలుతో మహానగరంలోని ప్రతి భవనాన్ని సంబంధిత పత్రాలతో తనిఖీ చేసే అధికారం వారికి రావడంతో ప్రతి సర్కిల్‌లో డిప్యూటీ కమిషనర్, ట్యాక్స్ ఇన్ స్పెక్టర్,

మిగతా 3లో

అమలు చేస్తున్న బెంచ్ మార్క్ విధానంతో క్యాలికులేషన్ చేస్తే, ఈ షాపింగ్ మాల్స్ నుంచి ఏటా బల్దియాకు సుమారు రూ. 13 కోట్ల 64 లక్షల పైచిలుకు ట్యాక్స్ వసూలు కావల్సి ఉంది. అయితే కేవలం రూ. 2 కోట్ల 91 లక్షల వరకు మాత్రమే వసూలు చేస్తున్నట్లు సమాచారం. యజమానులకు ప్రతి సంవత్సరం పన్ను భారాన్ని తగ్గించేందుకు ట్యాక్స్ స్టాఫ్ భారీగా బేరం కుదుర్చుకున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ రకంగా మొత్తం 30 సర్కిళ్ల పరిధిలోని ఎన్నో షాపింగ్ మాల్స్ నుంచి రావాల్సిన ట్యాక్స్ ఖజానాకు చేరకపోవటంతో ఏటా బల్దియా రూ. వంద కోట్లలో నష్టపోతున్నట్లు ఆరోపణలు న్నాయి.

**సిబ్బంది ఒత్తిడి మేరకే సెక్షన్ 213 అమలు**

ట్యాక్స్ కలెక్షన్ చేసేందుకు జిహెచ్ఎంసిలో 300 మంది బిల్ కలెక్టర్లు, మరో 145 మంది ట్యాక్స్ ఇన్ స్పెక్టర్లు ఉన్నారు. మున్సిపల్ యాక్టులోని సెక్షన్ 213ను సిబ్బంది వత్తిడి మేరకు అధికారులు అమల్లోకి తెచ్చారు. ప్రస్తుతమున్న ట్యాక్స్ కలెక్షన్



ఖజానా జ్యువెలరీ దుకాణంలో దుండగులు జరిపిన దాడిలో గాయపడిన డిప్యూటీ మేనేజర్

**చందానగర్‌లో దోపిడీ దొంగల బరితెగింపు**
**తుపాకితో కాల్పులు జరిపి ఆభరణాల చోరీ**
**పట్టపగలు పది నిమిషాల బీభత్సం**
**సినీఫక్కీలో ఖజానా జ్యువెలరీ దోపిడీ**

వివరాలు మెయిన్ 6వ పేజీలో

# సిటీలో దొంగలు బాబోయ్

**బెదిరింపులకు పాల్పడి మరీ పట్టపగలే చోరీలు**
**వివిపిల భద్రతకే పరిమితమవుతున్న పోలీసులు**
**పెట్రోలింగ్ చేయకపోవడమే చోరీలకు కారణమని విమర్శలు**
**పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్**

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** గ్రేటర్‌లో దొంగల బెడద రోజురోజుకి అధికమవుతుంది. రాత్రింబవళ్లు తేడా లేకుండా దొంగతనాలకు పాల్పడుతూ అందిన కాడికి దోచుకెళ్తున్నారు. గతంలో కేవలం తాళాలు వేసిన ఇండ్లు, వ్యాపార సముదాయాలు, కార్యాలయాలను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడే కేటుగాళ్లు.. ప్రస్తుతం ఇంట్లో యజమానులను బెదిరించి మరీ దొంగతనాలు చేస్తున్నారు. ఈ మధ్య గ్రేటర్‌లోని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో వరుసగా చోటుచేసుకుంటున్న దొంగతనాలు, చైన్ స్నాచింగ్స్, బైక్, సెల్‌ఫోన్ల చోరీలే ఇందుకు నిదర్శనం. పోలీసుల అలసత్వం.. దొంగల బరితెగింపు వెరసీ చోరీలు క్రమంగా పెరుగుతున్నాయి. బాధితులు ఫిర్యాదు చేస్తేనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపడుతున్నారని.. చోరీల రికవరీలోనూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నగరవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో డయల్ 100కు కాల్ చేసిన పోలీసులు సకాలంలో స్పందించడం లేదని ప్రజలు వాపోతున్నారు. తాజాగా నగరంలో నెలకొన్న పరిస్థితులు చూస్తుంటే ఎప్పుడు ఎవరు వచ్చి, ఏ వైపు నుంచి దాడి చేస్తారోనని ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. ఇకనైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రతాపరంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**పెట్రోలింగ్ వాహనాలకు సుస్తీ..**

ఒకప్పుడు ఏ గల్లీలో చూసినా పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు కుయ్‌కుయ్ మంటూ శబ్ధం చేస్తూ తిరగేవి. కానీ, ఈ మధ్యకాలంలో పెట్రోలింగ్ వ్యవస్థకు సుస్తీ చేసిందనే చెప్పాలి.

మిగతా 3లో

# ఆహారపదార్థాలపై ఎలుకలు, బొద్దింకలు

**కిచెన్ రూముల్లో అపరిశుభ్రత**
**పిస్తాహౌస్ రెస్టారెంట్లలో వెలుగుచూసిన దారుణాలు**
**ఏక కాలంలో 25చోట్ల తనిఖీ..**
**23హోటళ్లలో శాంపిల్స్ సేకరణ**

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** హలీంకు, బిర్యానీకి ఫేమస్ అయిన పిస్తా హౌస్ గురించి మనకి తెలిసిందే. మన దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా పిస్తా హౌస్ హలీంకు ఎగబడుతుంటారు. పిస్తా హౌస్ అనేది హైదరాబాద్ ఫుడ్‌కు బ్రాండ్ అంబాసిడర్ లాంటిది. అయితే ఇకపై మీరు పిస్తా హౌస్ వైపు కన్నెత్తి కూడా చూడరు. కారణం ఏమిటంటే పిస్తా హౌస్ రెస్టారెంట్లపై తెలంగాణ ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్, టాస్క్ ఫోర్స్ బృందాలు నిర్వహించిన తనిఖీలలో బయటపడిన దారుణమైన విషయాలు.

మొత్తం 25 పిస్తా హౌస్ రెస్టారెంట్లలో తనిఖీలు చేసి 23 చోట్ల శాంపిల్స్ సేకరించారు. కిచెన్ పరిసరాల అపరిశుభ్రంగా ఉండటమే కాకుండా... కిచెన్లోని ఆహారపదార్థాలపై ఎలుకలు, బొద్దింకలు, ఈగలు తిరుగుతున్నట్లు గుర్తించారు. నిర్వాహకులు ఆహార పదార్థాలు కంటికి ఇంపుగా కనిపించేందుకు నాన్ వెజ్ వంటకాల్లో సింథటిక్ ఫుడ్ కలర్స్ వాడుతున్న తేలింది. అలాగే తుప్పు పట్టిన ఫ్రిడ్జ్లో నాన్ వెజ్ స్టోర్ చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఫుడ్ సేఫ్టీ తనిఖీ అధికారులు ఎన్నిసార్లు రైడ్ చేసినా.. చాలాచోట్ల నిర్వాహకులు తమ తీరును మార్చుకోవడం లేదు.



పిస్తా హౌస్ సెంటర్లలో తనిఖీలు చేస్తున్న అధికారులు

# ఆరు నెలల్లో స్టీల్ ఫ్లైఓవర్ రెడీ
### జిహెచ్ఎంసి కమిషనర్‌కు ప్రాజెక్ట్ ఇంజనీర్లు హామీ

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** కనెక్టివిటీని పెంచడం, ట్రాఫిక్ ఇబ్బందులను దూరం చేసేందుకు ఉద్దేశించిన నల్గొండ ఎక్స్ రోడ్ నుండీ ఓవైసీ జంక్షన్ వరకూ నిర్మిస్తున్న స్టీల్ ఫ్లైఓవర్ పనుల్లో వేగం పెంచి సాధ్యమైనంత త్వరగా ప్రజలకు అదుబాటులోకి తీసుకురావాలని జిహె చ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈమేరకు మంగళవారం ఉదయం మలక్‌పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బాలాలా, చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్నల తో కలిసి నల్గొండ ఎక్స్ రోడ్ నుంచి ఓవైసీ జంక్షన్ వరకు నిర్మాణంలో ఉన్న 2.58 కిలోమీటర్ల నాలుగు లైన్ల బైడైరెక్షనల్ ఫ్లైఓవర్‌ను నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ ప్రాజెక్టు ఎస్ఆర్‌డిపిలో భాగంగా చేపట్టారని తెలిపారు. చంచల్‌గూడ ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్ నుంచి సైదాబాద్, ఐఎస్ సదన్ మీదుగా యాదగిరి థియేటర్ వరకు సాగనున్న ఈ ఫ్లైఓవర్ ..620 కోట్ల

మిగతా 3లో



నల్గొండ ఎక్స్‌రోడ్ -ఓవైసీ జంక్షన్ రూటుల్లో ఫ్లైఓవర్ నిర్మించే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్



బంజారాహిల్స్ ప్రాంతంలో పర్యటిస్తున్న సిఎండి ముషారఫ్ ఫరూఖీ

## విద్యుత్ భద్రతకు ప్రాధాన్యం
### స్తంభాలపై ప్రమాదరకంగా ఉన్నవైర్లను తొలగించాలి
### అధికారులకు సిఎండి ముషారఫ్ ఫరూఖీ ఆదేశం

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** గ్రేటర్‌లోని బస్తీల్లో నిరంతర విద్యుత్ సరఫరాకు తోడు భద్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని దక్షి ణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ అధికారులను ఆదేశించారు. నగర వ్యాప్తంగా బస్తీల్లో, కాలనీల్లో ఇండ్ల ముందు ప్రమాద కరంగా వున్న ఎల్ టి నెట్‌వర్క్ ఓవర్ హెడ్ లైన్లను ఎయిర్ బంచెడ్ కేబుల్‌తో మార్పిడి కొరకు నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌లో, అవసరా నికి మించి గుట్టలు గుట్టలుగా కిందికి వేలాడు తూ బాటసారులకు అపాయకరంగా పరిణ మించిన కేబుళ్లను తొలగించాలని ఆదేశించారు. ఈమేరకు మంగళవారం బంజారాహిల్స్ సర్కిల్ పరిధిలోని మోతీ నగర్, ఇందిరా నగర్ బస్తి, హెచ్‌ఎఫ్‌నగర్ బస్తి, బోరబండ సైట్ 2 బస్తీలోని పలు వీధుల్లో కాలినడకన తిరుగుతూ ఎల్‌టి నెట్వర్క్‌ను తనిఖీ చేసిన సిఎండీ స్థానిక ప్రజలతో మాట్లాడి తమ సంస్థ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఇండ్లకు దెగ్గరగా వున్న ఓవర్ హెడ్ లైన్ స్థానంలో

మిగతా 3లో



జలమండలి జిఎంకు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ ప్రసన్న

## నిధులిచ్చినా పనులు జరగడం లేదని ఫిర్యాదు

**అడ్డగుట్ట, ఆగస్టు 12 ప్రభాతవార్త:** అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న మంచినీరు, డ్రైనేజీ వంటి పెండింగ్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్ జలమండలి జిఎం.వినోద్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. లాలాగూడ, అడ్డగుట్ట, బిసిడి, ఆర్.అర్.సీ గ్రౌండ్, ఏసీఎస్ నగర్ పరిసర ప్రాంతాల్లో నెలకొన్న డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్ పనులకు నిధులు మంజూరైన పనులు జరగడం లేదని ఫిర్యాదుచేశారు.. సమస్యలను తక్షణమే పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుం టామని జిఎం వినోద్ హామీ ఇచ్చారు.

## మహాత్మ నగర్‌లో ఉచిత వైద్య శిబిరం

**కంటోన్మెంట్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపా ధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. మంగళవారం 6వ వార్డు మహా త్మ నగర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారం భించారు.



రాణిగంజ్ డిపోవద్ద ఆందోళన చేస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

## ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగుల ధర్నా

**అడ్డగుట్ట, ఆగస్టు 12 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ రాణిగంజ్ ఆర్‌టిసి డిపోవద్ద పదవీ విరమణ చేసిన ఉద్యోగులు డిపో ముందు మంగళ వారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. తమకు రావాల్సిన పేస్కే ల్ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ వంటి బకాయిలను తక్షణమే చెల్లించా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగ సంఘా ల నేతలు బి.బి.రావ్, బి.ఆర్.రెడ్డి, బాబు, ఆర్.ఎం. రెడ్డి,గోపి, నర్సింహ్మా, ఎం.ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు అభినందనలు తెలుపుతున్న న్యూ క్లబ్ ఉపాధ్యక్షుడు ప్రశాంత్

## న్యూ క్లబ్ అధ్యక్షులుగా ప్రతాప్‌రెడ్డి

**కంటోన్మెంట్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఫ్యామిలీ న్యూ క్లబ్ అధ్యక్షులుగా ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ప్రశాంత్, కోశాధికారిగా తరుణ్, ఎగ్జిక్యూటీవ్ మెంబ ర్లుగా ప్రియాంక, రాజశేకర్, విజయ్ మోహన్, సాయికిరణ్, బాస్కర్, విజయ్ కుమార్‌లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రామ య్య నాయుడు తెలిపారు. ఈ నెల 10వ తేదీన ప్రజా స్వామ్య పద్ధతిలో న్యూ క్లబ్ ఎన్నికలు జరుగగా వారు ఎన్నికైనట్లు తెలి పారు. ఈ సందర్భంగా న్యూ క్లబ్ ఉపాధ్యక్షుడు ప్రశాంత్ కంటో న్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.



సిఎంకు అభినందనలు తెలుపుతున్న మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు, వైస్‌చైర్మన్ దేవుడు

## బోయిన్‌పల్లి మార్కెట్‌కు ప్రత్యేక నిధులు

### సిఎం రేవంత్‌రెడ్డి హామీ

**కంటోన్మెంట్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ బోయిన్‌పల్లి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేయా లని కోరుతూ మార్కెట్‌యార్డు చైర్మన్ ఆర్. ఆనంద్ బాబుగౌడ్, వైస్.చైర్మన్ డి.బి.దేవేందర్ (దేవుడు)లు మంగళవారం సిఎం రేవం త్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అందుకు ఆయన సాను కూలంగా స్పందించి మార్కెట్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేస్తానని సిఎం హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ప్రజావాణి 19కి వాయిదా

**బేగంపేట ఆగస్టు 12, ప్రభాతవార్త :** ఈ నెల 15వ తేదీ నిర్వహించ నున్న ప్రజావాణి కార్యక్రమం స్వాతంత్య దినోత్సవం సందర్భంగా 19తేదీకి వాయిదా వేశారు. దరఖాస్తు దారులు ఈ మార్పును గమనించాలని అధికారులు కోరారు.



సర్వే అనంతరం కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న నేతలు

## స్థానిక సమస్యలపై సిపిఎం సర్వే

**నిజాంపేట్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** బాచుపల్లి మండలం నిజాం పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ 25 డివిజన్‌లో సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే చేశారు. వీటిని తక్షణమే పరిష్కరించాలని మంగళవారం మున్సిపల్ కమిషనర్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి వెంకటరామయ్య, సంతోష్ రాథోడ్, మండల కమిటీ సభ్యులు బాల వెంకటేశ్వరరావు, ఎం చంద్రశేఖర్, స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు 25వ డివిజన్ లక్ష్మణరావు, కుమారస్వామి, కోటేశ్వర రావు, రమేష్ కుమార్, విజయ్ కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఖాళీ స్థలంలో పేదలకు ఇళ్లు నిర్మించండి

### మంత్రులకు ఎమ్మెల్యే శ్రీగణేష్ వినతి

**కంటోన్మెంట్, ఆగస్టు 12 ప్రభాతవార్త :** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బోయిన్ పల్లి మార్కెట్ యార్డుకు ఆనుకుని ఉన్న 8 ఎకరాల ప్రభుత్వ స్థలంలో పేద లకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం మంత్రులు పొంగు లేటి, సీతక్కలకు వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలో ఇళ్ళు లేని పేదలు చాలామంది ఉన్నారని వారికి ఈ ప్రభుత్వ భూమిలో ఇళ్ళు నిర్మిస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు.



వినతి పత్రం సమర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

# మేడమ్ ఏమిటీ అత్యుత్సాహం?

**రెవెన్యూ స్థలం వ్యవహారంలో కార్పొరేషన్ అధికారిణి చక్రం**

**కేవలం ఓ గేటెడ్ కమ్యూనిటీకి 200 గజాలు అప్పగింత**

**ఉద్యానవనంగా అభివృద్ధిలో కీలక పాత్ర**

**కాలనీలో అందరికీ ప్రయోజనం కలిగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్**



ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న పార్కు

**నిజాంపేట్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** అత్తసొమ్ము అల్లుడు దానం చేసినట్టుగా ఉంది స్థానిక మున్సిపాలిటీ అధికారుల తీరు. తమ పరిధిలో కాని ప్రభుత్వ స్థలాన్ని అధికారపార్టీ నేతల ఆదేశాలతో కేవలం కొంతమందికి ఉపయోగపడేలా అప్పగించడం విమర్శలకు తావిస్తోంది. వివరాల్లోకి వెళితే బాచుపల్లి మండల పరిధి నిజాంపేట గ్రామం జర్నలిస్ట్ కాలనీలోని మారుతీ ఎలైట్‌కు వెళ్లే ప్రవేశద్వారం వద్ద సర్వే నెంబర్ 334లో 200 గజాల వరకు ప్రభుత్వ స్థలం ఉంది. ఇక్కడ తొలుత మొక్కలు నాటిన మారుతీ ఎలైట్ నివాసితులు ఏకంగా పార్కు స్థలంగా మార్చేశారు. దీనికి మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఓ అధికారిణి పూర్తి సహకారాన్ని అందించి పార్కుగా మార్చడంలో కీలకంగా వ్యవహ రించారు. కాలనీ అందరికి ఉపయోగ పడేవిధంగా కాకుండా సంబంధం లేదన్నట్లుగా కేవలం మారుతి ఎలైట్ నివా సితులకు మాత్రమే లబ్ధి చేకూర్చే విధంగా ఎంట్రన్స్‌ను వారి నివాసాల వైపు ఏర్పాటు చేయడం విమర్శలకు తావిస్తోంది. ఆగస్టు 15న ప్రారం భించేందుకు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి తలొగ్గే కార్పొరేషన్ అధికారిణి ఇలా తన పరిధి దాటి వ్యవహరించారన్న ఆరోపణలున్నారు. రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకుని కాలనీ వాసులందరికీ ప్రయోజనం చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్సీ ఏ.నర్సిరెడ్డి

## పెన్షనర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### మాజీ ఎమ్మెల్సీ ఏ.నర్సిరెడ్డి

**ధర్నాచౌక్, ఆగస్ట్ 12, ప్రభాతవార్త:** ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్సీ ఏ.నర్సి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సమస్యల సాధనకై ఛలో హైదరాబాద్ పేరుతో తెలంగాణ పెన్షనర్లు, కో ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ తెలంగాణ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధార్నచౌక్ వద్ద మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరై నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్య వైఖరి వీడాలని విజ్ఞప్తి చేశారు. ఈహెచ్‌ఎస్ స్కీమ్ ద్వారా అన్ని కార్పోరేట్ ఆసుత్రులలో పెన్షనర్లకు నగదు రహిత చికిత్స అందించాలని, ఈహెచ్‌ఎస్ అను అబ్రివేషన్‌లో పెన్షనర్లకు గుర్తింపుగా పి అని చేర్చాలని, ఈహెచ్‌ఎస్ స్కీంలో ఇంకా చేర్చబడని ఎయిడెడ్, గ్రంధాలయాలు, యూనివర్సిటీ నాన్‌టీచింగ్, రిటైర్డ్ లెక్చరర్స్, మార్కెటింగ్ శాఖ, జీహెచ్‌ఎంసీ పెన్షనర్లను కూడా చేర్చాలని డిమాండ్ చేశారు. పెండింగ్ ఉన్న రీ ఇంబర్స్‌మెంట్ బిల్లులు తక్షణమే చెల్లించాలన్నారు. వెల్నెస్ సెంటర్లు ప్రతి జిల్లాలో కనీసం రెండు, హైదరాబాద్ నగరంలో పది ఏర్పాటుచేసి, డాక్టర్లు, మందులు, పరీక్షల సదుపాయాలు కల్పించాలని కోరారు. జేఏసీ చైర్మన్ లక్ష్మయ్య, జేఏసీ కార్యదర్శి సత్యనారాయణ, ఆల్ ఇండియా పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి సుధాకర్, జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు కొప్పుల దేవేందర్, ప్రధాన కార్యదర్శి సోమ శివయ్య, వివిధ జిల్లాల నుండి తరలి వచ్చిన పెన్షనర్లు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## రిటైర్డ్ ఎమ్మార్వో ఇంట్లో చోరీ

### బంగారం డబ్బు దోచుకుని వృద్ధ దంపతులపై దాడి

**కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్టు 12, ప్రభాతవార్త :** కెపిహెచ్బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో రిటైర్డ్ ఎమ్మార్వో ఇంట్లో అర్ధరాత్రి చొరబడిన దొంగలు బంగారు నగదు దోచుకోవడమే కాకుండా వృద్ధ దంపతులపై దాడి చేసి గాయపరిచిన సంఘటన చోటుచేసుకుంది. కెపిహెచ్బి కాలనీలోని ఏడవ ఫేసులో పదవి విరమణ పొందిన ఎమ్మార్వో మహేశ్వర రావు (88) అతని భార్య సరస్వతి (80) నివాసం ఉంటున్నారు. అయితే సోమవారం అర్ధరాత్రి ముగ్గురు దొంగలు ప్యూ డ్రైవర్ రాడ్ల సహాయంతో రిటైర్డ్ ఎమ్మార్వో ఇంటి తాళాన్ని పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. దొంగల అలికిడి విని లేచిన దంపతులను బెదిరించి సరస్వతి మెడలో ఉన్న నాలుగు తులాల మంగళసూత్రాన్ని, అలాగే ఆసుపత్రి కోసం బీరువాలో దాచుకున్న నగదును దోచుకున్నారు. అంతటితో ఆగకుండా దుండగులు వృద్ధ దంపతులపై దాడి చేశారు. ముగ్గురు దొంగలు పక్కనే ఉన్న రామ్ రెడ్డి అనే వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి దొంగతనం చేయడానికి ప్రయత్నించడంతో చదువుకుంటున్న అతని కూతురు దొంగలను చూసి అరవడంతో చుట్టుపక్కల వారు లేచారు. దీంతో వారు 100కి డయల్ చేయడంతో దొంగలు అక్కడినుండి పరారయ్యారు. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ విషయమై కూకట్పల్లి ఏసీబీ రవి కిరణ్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితులను త్వరలోనే పట్టుకుంటామని సంఘటన స్థలానికి సిసిఎస్, క్లూస్ టీం ద్వారా విచారణ నిర్వహిస్తున్నామని తెలియజేశారు.



చోరీ వివరాలను వెల్లడిస్తున్న ఎసిపి రవి కిరణ్ రెడ్డి

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్పాట్ అడ్మిషన్ అవకాశం కల్పించాలి

**హైదరాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్పాట్ అడ్మిషన్ అవకాశం కల్పించాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం ఉన్నత విద్యా మండలి కౌన్సిల్ చైర్మన్ బాలకృష్ణరెడ్డిని కలిసి 'డిగ్రీ కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్లు..ఇంజనీరింగ్ ఫీజులు పెంచవద్దు..విద్యా హక్కు చట్టం అమలు చేయాలంటూ' వినతిపత్రం అంద జేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో ప్రైవేటు, ఎయిడెడ్ కళాశాలకు మాత్రమే స్పాట్ అడ్మిషన్ అవకాశం కల్పించారన్నారు. చాలామంది విద్యార్థులు తెలిసి తెలియక అవగాహన లోపంతో, టెక్నికల్ పొరపాట్ల ద్వారా ప్రభుత్వ కళాశాలలో సీట్లు పొందలేక పోయారన్నారు. పేద విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీట్లు రాక దిక్కుతోచని పరిస్థితుల్లో ప్రైవేటు, ఎయిడెడ్ కళాశాలలో ఫీజులు కట్టలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉన్నత విద్యా మండలి కౌన్సిల్ చైర్మన్ దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇంజనీరింగ్ ఫీజులు పెంచొద్దని, విద్యా హక్కు చట్టం అమలు చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



ఉన్నత విద్యా మండలి కౌన్సిల్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న వేముల రామకృష్ణ తదితరులు

## శ్రీగోమాత గానామృతం కదంబమాల వీడియో ఆవిష్కరణ

**రవీంద్రభారతి, ఆగస్టు 12, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో సంగీత సాహిత్య నృత్యకళా వికాసవేదిక శ్రీభారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీగోమాత గానామృతం కదంబమాల వీడియో ఆవిష్కరణ మహోత్సవం ఘనంగా జరిగింది. రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో బ్రహ్మశ్రీ పశర్లపాటి శ్రీనివాస బంగారయ్యశర్మ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, విశిష్ట అతిథులు డా. నిట్టల గోపాలకృష్ణ, డా. కుప్పా శ్రీనివాస ప్రసాద్, దైవజ్ఞశర్మ, బ్రహ్మశ్రీ దోసపాటి గురురాజారావు, డా. కొలిశెట్టి శివకుమార్, జమలాపురం రాధాకృష్ణ, మరుమాముల వెంకటరమణశర్మ, తనికెళ్ల సూర్యమీనాక్షి, డా. మంగళంపల్లి సత్యనారాయణ, జి.శ్రీనివాస్‌కుమార్, చింతలపాటి సురేష్ పాల్గొన్నారు.



వీడియోను ఆవిష్కరిస్తున్న మామిడిహరికృష్ణ తదితరులు

## ఘనంగా జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం

**అత్తాపూర్, ఆగస్టు12, ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్‌లో పద్మశ్రీ ఎస్సార్ రంగనాథన్ 133వ జయంతిని పురస్కరించుకొని జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ వివేకవర్ధన్, యూనివర్సిటీ డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ ఝాన్సీ, విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు డాక్టర్ బలరాం, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ ఈశ్వరి, డాక్టర్ శశికళతో పాటు, విద్యార్థులు లైబ్రరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ లైబ్రరీ సైన్స్ డాక్టర్ ఎన్ పి రవికుమార్ వందన సమర్పణ చేశారు.

## ఓమ్నిలో మిస్సో రోబోటిక్ చికిత్స

### సర్జరీ విభాగాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

**గన్‌ఫౌండ్రి, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ఆధునిక వైద్య సాంకేతికతతో రోగులకు ఉత్తమ చికిత్సను అందించవచ్చునని, త్వరగా కోలువడానికి ఎక్కువ ఆస్కారం ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుగ్గిల్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం చాపెల్‌రోడ్డులోని ఉదయ్ ఓమ్ని ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అత్యాధునిక మిస్సో రోబోటిక్ వ్యవస్థను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడూతూ తెలంగాణకు ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలను తీసుకు రావడంతో ముందంజలో ఉందన్నారు. ఇక్కడ రోబోటిక్ సర్జరీ ప్రారంభించడం వల్ల ఎంతో మంది రోగులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ ప్రాంతంలో ఆర్థోపెడిక్ సంరక్షణ ప్రణామాలు మరింత పెరుగుతాయన్నారు. సాంకేతిక మానవ జీవితాల్లో సానుకూల మార్పునకు శక్తి వంతమైన ప్రేరణగా మారిందన్నారు. పేదలకు ఉత్తమ వైద్యసేవలు అందించడానికి, ప్రభుత్వ ఆసుపత్రిల్లో ఆధునిక వైద్య సాంకేతికకు ప్రవేశ పెట్టడానికి చర్యలు తీసుకుంటున్నాని తెలిపారు. ఉదయ్ ఓమ్ని ఆసుపత్రి జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ ఛీఫ్ డైరెక్టర్, ఎఫ్‌ఆర్సీస్ (ట్రామా, ఆర్థో) యూకే డాక్టర్ ఉదయ్ ప్రకాష్, ప్రముఖ ఆర్థోపిడిక్ డాక్టర్ వేద ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని షెడ్డుకి నోటీసులు

### -వార్త కథనానికి స్పందన

**అత్తాపూర్ ఆగస్టు12,ప్రభాతవార్త :** మున్సిపల్ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఎసిపి శ్రీధర్ పేర్కొన్నారు.మంగళవారం ఎసిపి శ్రీధర్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ.... రాజేంద్రనగర్ సర్కిల్ గగన్‌పహాడ్‌లో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న షెడ్లపై సోమవారం వార్తలో వచ్చిన కమిషనర్ సారూ మీరైనా జూలు విదిలిస్తారా అనే కథనానికి ఆయన స్పందించారు. అనుమతి లేకుండా నిర్మాణం చేపడతున్న షెడ్డు యాజమానికి నోటిసులు ఇచ్చినట్లు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా మళ్లీ నిర్మాణం చేపడితే వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలకు అనుగుణంగా అనుమతులు తీసుకోని నిర్మాణాలు చేపట్టాలని లేకుంటే కూల్చివేస్తామని పేర్కొన్నారు.

## రేషన్‌కార్డుల దరఖాస్తుల పరిశీలన వేగవంతం

**చార్మినార్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బహ దూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ అన్నారు. నియోజకవర్గంలోని దూద్ బౌలి, ఉందాబజార్ ప్రాంతాలలో రేషన్ కార్డులు కోసం దరఖాస్తులు పెట్టుకున్న వారి ఇంటికి వెళ్లి ఉద్యోగులు, సిబ్బంది విచారణ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న పులిపాటి రాజేష్ కుమార్ మాట్లాడుతూ అధికారులు విచారణ త్వరగా పూర్తి చేయాలని కోరారు. యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీ కాంత్,రామకృష్ణ, బారిఖాన్‌లు పాల్గొన్నారు.

## హిందూ సంఘాల కుంకుమార్చన భగ్నయత్నం

**అడ్డగుట్ట, ఆగస్టు 12 ప్రభాతవార్త:** బంజారాహిల్స్‌లోని పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద మంగళవారం బిజెపి, హిందూ సంఘాలు తలపెట్టిన కుంకుమార్చన కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఇందులో భాగంగా అక్కడి వెళుతున్న బిజెపి, హిందూ సంఘాల నేతలను ముంద స్తుగా కట్టడి చేశారు. మారేడ్‌పల్లి పోలీస్‌లు మోండా డివిజన్ కార్పొ రేటర్ కొం తం దీపికను హౌజ్ అరెస్టు చేశారు.

**మైలార్‌దేవ్‌పల్లి:** రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి, మైలార్‌దేవ్‌పల్లి డివి జన్ బిజెపి నాయకులతో కలిసి ఛలో బంజారాహిల్స్ పెద్దమ్మ తల్లి దేవాల యానికి బయలు దేరుతున్న సమ యంలో ముందు జాగ్రత్తగా పోలీ సులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హిందూ దేవా లయాలపై జరుగుతున్న దాడులను ఖండించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పనున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులు పాండు యాదవ్, మాజీ అధ్యక్షులు అడికే జనార్దన్, రావుల భాస్కర్, బబ్లూ, బుచ్చిరెడ్డి, మధుసూధన్ రెడ్డి, ఎన్నూ శంకర్ రెడ్డి, పొప్పట్, కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.





కార్పొరేటర్లు దీపిక, శ్రీనివాస్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేస్తున్న దృశ్యం



దరఖాస్తులు స్వీకరిస్తున్న డా.చిన్నారెడ్డి, దివ్య

## సిఎం ప్రజావాణికి 328 దరఖాస్తులు

**బేగంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 328 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 57దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించి 51దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణికి 01దరఖాస్తు, విద్యుత్‌శాఖకు సంబంధించి 36దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం 111దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 72 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సిఎం ప్రజావాణీ ఇంచార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.చిన్నారెడ్డి,స్టేట్ నోడల్ అధికారి దివ్యదేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

## రాగింగ్ వ్యతిరేక వారోత్సవాలు ప్రారంభం

**పేట్ బషీరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** మల్లారెడ్డి విశ్వవిద్యాలయం ఆగస్టు 12 నుండి 18 వరకు రాగింగ్ వ్యతిరేక వారోత్సవాలను మల్లారెడ్డి డెంటల్ కాలేజ్ ఫర్ ఉమెన్ ఆడిటోరియంలో మంగళవారం ప్రారంభించారు. మల్లారెడ్డి విశ్వ విద్యాలయం ఛాన్సలర్ డా. కె ఎన్ సుధా రమణతో పాటు అతిథులు, డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు డా.ప్రమోద్ జి, లక్ష్మారెడ్డి (సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్), మురళి గౌడ్ (సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్), అనిత (సబ్‌ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్), లీమా (సబ్‌ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్) ఇతర యూనివర్సిటి అధికారులు పాల్గొన్నారు. క్విజ్, వర్క్ షాప్, డిబేట్, స్లోగన్, వ్యాస రచన మొదలైన వివిధ కార్యక్రమాలతో పాటు, సమాచార పోస్టర్లు, బ్యానర్లను విడుదల చేశారు. ఛైర్మన్ డా.బి. భద్ర రెడ్డి, వైస్ ఛైర్మన్ డా. ప్రీతి రెడ్డి నాయకత్వంలో, మల్లారెడ్డి విశ్వవిద్యాలయం ఎంవిఆర్ రాగింగ్ రహిత క్యాంపస్‌గా ఉందని యూనివర్సిటీ అధికారులు చెప్పారు.



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న పోలీసు అధికారులు



కర పత్రాలను ఆవిష్కరిస్తున్న వేదిక ప్రతినిధులు

## ఎత్తిపోతల పథకాన్ని వెంటనే ప్రారంభించాలి

**సైఫాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** వెనుకబడిన జిల్లా అయిన మహబూబ్‌నగర్‌లో చంద్రసాగర్-అమ్రాబాద్ ఎత్తిపోతల పథకాన్ని వెంటనే ప్రారంభించాలని పాలమూరు అధ్యయన వేదిక రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ పథకం కోసం ఈ నెల 3వ తేదీ నుంచి 30వ తేదీ వరకు కర పత్రాలను పంపిణీ చేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నామని వేదిక ప్రతినిధి ప్రొఫెసర్ జి.హరగోపాల్ తెలిపారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో కరప్రతాన్ని ఆవిష్కరిం చారు. ఈ పథకం పూరై యితే 30 వేల ఎకరాలకు సాగునీరు వస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో వేదిక ప్రతినిధులు రాజేంద్రబాబు, పి.బి.స్వామి, ఆర్.సుధాకర్, రఘుపతిరావు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాలాలు పూడిక తీత పనులు చేపట్టాలి

**అఫ్జల్‌గంజ్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** జాంబాగ్ డివిజన్ పరిధిలో వరద నీటి మునిగిన బస్తీని బిఆర్‌ఎస్ నేత ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ సందర్శించారు. స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. నిత్యావసర సరుకులు, పర్నిచర్ పూర్తిగా తడిసి పాడై పోవడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని బాధితులు ఆయనకు వివరిం చారు. జిహెచ్‌ఎంసి అధికారులు వెంటనే స్పందించి నాలాలు పూడి క తీత పనులు చేపట్టాలని ఆనంద్‌కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు.

## అన్ని ఎస్సీ కులాలకు న్యాయం చేయాలి

**చిక్కడపల్లి, ఆగస్టు 212 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ చట్టం-2025ను సవరించి మాలలతో పాటు 26 ఎస్సీ కులాలకు న్యాయం చేయాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోపోజు రమేశ్‌బాబు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మాజీ మంత్రి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కుమార్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు.



జ్యోతిని వెలిగిస్తున్న రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వరరెడ్డి

## లైంగిక వ్యాధులపై అవగాహన అవసరం

**చిక్కడపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త:** హెచ్ఐవి, లైంగిక వ్యాధులకు సంబంధించి అందుబాటులో ఉన్న ఆరోగ్యసేవలపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆర్టీసి కళాభవన్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. జాతీయ సేవా పథకం ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈ. విద్యాసాగం, కళాశాల డైరెక్టర్ రాజేష్‌కుంద్ర, ప్రిన్సిపాల్ శేఖర్, సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జె.డి.రవికుమార్, ఎన్ఎస్ఎస్ రాష్ట్ర నోడల్ అధికారి జి.నర్సింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్వార్ స్వామి సంస్మరణ సమావేశం

**చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** భూస్వాముల నిరంకుశ పాలకులపై తిరుగుబాటుచేసిన వట్టి కోట ఆళ్వార్ స్వామి సంస్మరణ సమావేశం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదికపై మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా జస్టిస్ నాగ మారుతి శర్మ, గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి, రచయిత్రి శైలజ మిత్ర, నటుడు మాణిక్ వందే భారత్, సినీ దర్శకుడు మల్లం రమేష్ పాల్గొన్నారు.





టోర్నీ విజేతలను సత్కరించిన దృశ్యం

## అంతర్ కళాశాలల పోటీలలో విజేతలకు సత్కారం

**చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ కళాశాలల పోటీలలో బాగ్ లింగంపల్లి కళాశాల ఆటోనోమస్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మూడవ స్థానం నిలిచింది. మంగళవారం బాగ్‌లింగంపల్లి అంబేద్కర్ కళాశాల ఆవరణలో విజేతలను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. గెలుపొందిన వారిని వర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎం.కుమార్, రిజిస్ట్రార్ నరేష్ రెడ్డి, ఓయూ ప్రొఫెసర్ జితేందర్ నాయక్, అకాడమిక్ ఆడిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ కిషన్, ఎడ్యుకేషన్ ఫ్యాకల్టీ డీన్ ప్రొఫెసర్ ఎల్.బి. రాథోడ్ , ఐసిటి (పురుషులు) కార్యదర్శి ప్రొఫెసర్ రాజేష్, బోర్డ్ ఆఫ్ కంట్రోల్ కార్యదర్శి ప్రొఫెసర్ కె. డీప్లా పాల్గొని అంబేద్కర్ కళాశాలకు ట్రోఫీ, సర్టిఫికెట్ అందజేసారు. కళాశాల యాజమాన్యం పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ యాదగిరి, కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ విష్ణు ప్రియ ప్రిన్సిపాల్, డాక్టర్ శేఖర్, అడ్మిన్ ఆఫీసర్ కిరణ్, ఫిజికల్ డైరెక్టర్లు శ్రావణ్, పాండు, స్పోర్ట్స్ కమిటీ అధికారులు తదితరులు ప్రతిభ కనబర్చిన వారిని సత్కరించారు.

## వర్గీకరణ ఈస్టర్ విధానంతో మాలలకు అన్యాయం

**తార్నాక, ఆగస్టు 12, ప్రభాతవార్త :** వర్గీకరణ ఈస్టర్ విధానంతో మాలలకు రిజర్వేషన్లు లేకుండా సిఎం రేవంత్ రెడ్డి చేశారని రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకులు ఆరోపించారు. మంగళవారం తార్నాకలోని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావును రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకులు కలిసి వారి సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్, గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్(బాలన్న), గౌరవ అధ్యక్షుడు చెరుకు రామచందర్‌లు పాల్గొన్నారు.



ఆవిష్కరిస్తున్న ప్రభాకరశర్మ, అనంతకృష్ణ, నరసింహాచార్య

## సంస్కృత కావ్యాలు పుస్తకావిష్కరణ

**నాంపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త :** సీనియర్ సంస్కృత ఉప న్యాసకుడు డా. స్వర్ణ సాంబశివరావు రచించిన సంస్కృత కావ్యాలు సంస్కృత కావ్య విమర్శ, పాత్రోచిత భాషలతోపాటు ఆంగ్లకావ్యం ఈజ్ అలంకార ఎ గ్రంథాలను మంగళవారం భారత్ వికాస్ పరిషత్ సత్సంగ్ హాల్‌లో పలువురు ప్రముఖులు ఆవిష్కరించారు. సంస్కృత మహోత్సవాన్ని పురస్కరించుకొని సాధన సాహిత ప్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహామహోపాధ్యాయ డా. దోర్బల ప్రభాకరశర్మ, నారుమంచి అనంత కృష్ణ, డా. చిలకమర్రి లక్ష్మినాధాచార్యులు, ఎ.జల్వేందరరావు, సాధన నరసింహాచార్యులు, అష్టావధాని మరంగంటి కులశేఖరాచార్యులు పాల్గొన్నారు.

## ఏటా వంద కోట్లు లూటీ!

(మొదటి పేజీ తరువాయి)

బిల్ కలెక్టర్లు ఓ గ్రూపుగా ఏర్పడి ఇష్టారాజ్యంగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు సమాచారం. షాపింగ్ మాల్స్‌లలో పదుల సంఖ్యలో వ్యాపార సముదాయాలున్నా, భవన యజమానులు, వ్యాపారులతో ట్యాక్స్ సిబ్బంది బేరం కుదుర్చుకుని వాటికి రెసిడెన్షియల్ ట్యాక్స్‌ను, అది కూడా నామమాత్రంగా వసూలు చేస్తూ జీహెచ్‌ఎంసీకి రావాల్సిన ట్యాక్స్ నిధులను జేబులు నింపుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి.

**అక్రమార్జనతో కోట్లకు పడగలు**

జీహెచ్‌ఎంసీలోని బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్ స్పెక్టర్లలో మెజార్టీ శాతం ఉద్యోగులు మణికొండ, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో విల్లాలు, ఇళ్లు, అపార్ట్ మెంట్లు నిర్మించుకుని విలాసవంతమైన జీవితాలను గడుపుతున్నారు. మరి కొందరైతే నగర శివార్లలో విల్లాలు కొనుగోలు చేసినట్లు ఆరోపణలున్నాయి. ఆస్తులు కొనుగోలు చేస్తే ఎక్కడ దొరికి పోతామోనన్న భయంతో కొందరు ట్యాక్స్ సిబ్బంది వడ్డీ వ్యాపారులుగా అవతారమెత్తుతున్నారు.

## మరో మూడు రోజులు దంచుడే

(మొదటి పేజీ తరువాయి)

పరిధిలోని అన్ని సర్కిళ్లు, జోన్లు, హెడ్ ఆఫీస్ టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వర్షాల నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ నగర పరిధిలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యలపై కమిషనర్ ఆర్‌వి.కర్ణన్ టౌన్ ప్లానింగ్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నగరంలో 685 శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించామని, వీటిలో 327 భవనాలకు మరమ్మతులు పూర్తిచేయడం లేదా ఖాళీ చేయించడం చేశామన్నారు. మిగతా 358 భవనాలకు సంబంధించి యజమానులకు నోటీసులు జారీ చేశామని చెప్పారు. శిథిలావస్థకు చేరిన భవనాలను ఖాళీ చేసేలా కౌన్సిలింగ్ కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 154 సెల్లార్ తవ్వకాలలో 61 చోట్ల రిటైనింగ్ వాల్ పనులు పూర్తయ్యాయి. మిగిలిన 93 చోట్ల పనులు ప్రగతిలో ఉన్నట్లు తెలిపారు. ఇక్కడ ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటూ పనులు కొనసాగుతున్నాయన్నారు. 52 అనుమతి లేని సెల్లార్‌లను సీఅండ్‌డీ వ్యర్థాలతో మూసివేస్తున్నట్లు చీఫ్ సిటీ ప్లానర్ కమిషనర్‌కు తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా అన్ని ప్రదేశాలను మళ్లీ పరిశీలించాలని, అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఖైరతాబాద్, సికింద్రాబాద్, చార్మినార్ జోన్లలో పెండింగ్ పనులపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాల ముప్పు పూర్తిగా తగ్గేవరకు టౌన్ ప్లానింగ్ సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఎవరూ సెలవులు తీసుకోరాదని కమిషనర్ ఆర్‌వి.కర్ణన్ స్పష్టం చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇంకా ఎక్కడైనా శిథిల భవనాల్లో ప్రజలు ఉంటే గుర్తించి, వారిని వెంటనే ఖాళీ చేయించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు గ్రేటర్ హైదరాబాద్ వాసులు కూడా అధికారులకు సహకరించాలని కమిషనర్ కోరారు.

## జియో ట్యాగింగ్‌న తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వాహకులతో ఎలా వ్యవహరించాలి? నిమజ్జనం సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు.. బందోబస్తు తదితర ఏర్పాట్ల గురించి పూర్తి వివరాలతో అందరికీ వివరించారు. గత మూడు సంవత్స రాలుగా మిలాద్ ఉన్ నబీ పండుగ కూడా గణేష్ నవరాత్రుల సమయంలోనే వస్తోంది. అలాగే ఈ సారి కూడా అదే సమ యములో రావడంతో, అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచ నలు జారీ చేశారు. వినాయక మంటపాలకు జియోట్యాగింగ్ చేయ డం వలన బందోబస్తు నిర్వహణకు, నిమజ్జన సమయంలో విగ్ర హాల కదలికలను తెలుసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ల స్థాయిలో మండప నిర్వాహ కులతో తరచుగా సమావేశాలు నిర్వహించి, వారికి కావలసిన సౌక ర్యాలను సమన్వయంతో ఏర్పాటు చేసేలా చూడాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ సీపీలు విక్రమ్ సింగ్ మాన్, పి.విశ్వ ప్రసాద్, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డెవిస్, పరిమళ హానా నూతన్, కె. అపూర్వ రావు, కె.పుష్ప ఇతర అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు.

## ఆరు నెలల్లో స్టీల్ ఫ్లైవర్ రెడీ

(మొదటి పేజీ తరువాయి)

వ్యయంతో నిర్మిస్తున్నారన్నారు. నగరంలోని రద్దీగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు, ట్రాఫిక్ రహిత రవాణా మార్గాన్ని అందించేందుకు ఇది కీలకంగా మారనుంది.

ఈసందర్భంగా ప్రాజెక్ట్ ఇంజనీర్లు 2026 మార్చిలోగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. భూ సేకరణ పెండింగ్ సమస్యల్ని టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం కమిషనర్ మలక్‌పేట్ ఆర్ యూబి వద్ద వరద నీటి నిల్వ సమస్యను పరిశీలించారు. దీనికి ప్రత్యామ్నాయ డ్రైనేజ్ మార్గాలను పరిశీలించి ప్రతిపాదనలు ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే దబీర్‌పురా ప్రాంతంలోని నాలా లను పరిశీలించారు. వర్షాల సమయంలో నాలా లో వర్షపు నీరు సజావుగా ప్రవహించేలా చూస్తూ నాలా సమీప ప్రాంతాల ప్రజలు వరద ముంపుకు గురికాకుండా చూడాలన్నారు. నల్గొండ ఎక్స్ రోడ్ నుంచి ఓవైసీ జంక్షన్ వరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ సమీప ప్రాంతాల మధ్య కనెక్టివిటీ పెంచడంలో, ట్రాఫిక్ ఇబ్బందులు దూరం చేయడంలో కీలకంగా నిలుస్తుందన్నారు. అన్ని క్షేత ఇబ్బందులు, సవాళ్లను అధిగమించి, ఈ ప్రాజెక్టు సంబంధించిన భూసేకరణ పూర్తిచేసి నిర్మాణ పనులను 2026 మార్చిలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. క్షేత్ర పర్యటనలో కమిషనర్ వెంట మలక్‌పేట్ డిప్యూటీ కమిషనర్ ఎం.కె. ఐ. అలీ, మెయింటెనెన్స్ ఈఈ పీర్‌సింగ్, ప్రాజెక్ట్ ఈఈగోపాల్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ భద్రతకు ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

సంతోషం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో సీఎండీ తో పాటు, సంస్థ డైరెక్టర్ ఆపరేషన్ డా. నర్సింహులు, మెట్రో జోన్ చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్, సూపెరింటెండింగ్ ఇంజినీం కరుణాకర్ బాబు, డివిజనల్ ఇంజనీర్ భీమా నాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.



వేరొక చోటకు తరలించిన చెట్టుకు పూజలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ శంకరరాజు

## చెట్టే కదా అని కొట్టేయకుండా...

**ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తుండటంతో వేరొక చోట పునరుజ్జీవం**

**బేగంపేట, ఆగస్టు 12, ప్రభాత వార్త :** మహంకాళీ ట్రాఫిక్ పోలీసు పరిధిలోని ప్యాట్నీ సమీపంలో ఉన్న ఒక పెల్టోఫారం చెట్టు రోడ్డు పైకి విస్తరించి ట్రాఫిక్‌కు అంతరాయంగా మారడంతో వాహనదారులకు రాకపోకలకు అంతరాయం కల్గిస్తోంది. ఇది ట్రాఫిక్‌కు అంతరాయంగా మారడంతో పాటు వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. దీంతో నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి.శంకరరాజు చెట్టును తరలించేందుకు అన్ని రకాలైన అనుమతులు పొందారు. మంగళవారం చెట్టుకు పూజలు నిర్వహించి చెట్టును సికింద్రాబాద్ మహబూబ్ కళాశాల ఆవరణకు తరలించారు. అక్కడే చెట్టుకు పునరుజ్జీవం చేసారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శంకరరాజు, ఇన్స్‌పెక్టర్ నజీముద్దీన్, ఆర్‌ఎస్సై శ్రీధర్,మహేష్, సత్యనారాయణ, యుబీడీ విభాగం,జీహెచ్‌ఎంసీ, మెహిత్, వెటాఫౌండేషన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

### బిజెపి నియో ఫాసిస్టు విధానాలపై

# దేశవ్యాప్త క్యాంపెయిన్

**చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** బీజేపీ నాయకులు ఆధునిక కాలానికి అనుగుణంగా సూటు బూటు వేసుకున్నా వారి మనసులో ఫ్యూడల్ భావాలే ఉన్నాయని సీపీఎం పొలిట్బ్యూరో సభ్యులు బివి రాఘవులు విమర్శించారు. రాచరిక వ్యవస్థను తేవాలని భావిస్తున్నదని అన్నారు. సీపీఎం మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి జయంతి సభ మంగళవారం సాయంత్రం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా రాజ్యాంగం ఎన్నికల కమిషన్ -దొంగ ఓట్లు అనే అంశంపై సెమినార్ జరిగింది. బిజెపి అనుసరిస్తున్న నియో ఫాసిస్టు విధానాలపై దేశవ్యాప్త క్యాంపెయిన్ చేపట్టాలని చెప్పారు. భారతీయ భావాన్ని ఏచూరి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారని అన్నారు. ఇది హిందువుల దేశమా?, అన్ని మతాల ప్రజల దేశమా? అనే దానిపై చర్చ జరిగిందన్నారు. హిందూత్వ రాజ్యంగా మార్చాలని బీజేపీ భావిస్తున్నదని వివరించారు. దేశంలో అనేక మతాలు, భాషలు, ఆహారపు అలవాట్లు, సంస్కృతి, సంప్రదాయాలు, తాత్విక చింతన కలిస్తేనే భారతీయ భావన అవుతుందన్నారు. కానీ బీజేపీ సంకుచిత ధోరణితో ఒక భావాన్ని, ఒక భాషను, ఒక ఆహారాన్ని, ఒక జాతికి పరిమితమై ఆలోచిస్తున్నదని విమర్శించారు. దేశాన్ని విడదీసి ప్రజల్లో ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర చేస్తున్నదని అన్నారు. నూతన ఆలోచన, ప్రశ్న, నిజం పట్ల బీజేపీకి నమ్మకం లేదన్నారు. సమానత్వాన్ని అంగీకరించడం లేదని చెప్పారు. ఇండియా అయినా, భారత్ అయినా కులం, మతం, లింగబేధం లేకుండా పౌరులందరూ సమానమే అని రాజ్యాంగం చెప్తున్నదని వివరించారు. మతాలున్నా ప్రజలంతా లౌకికంగా ఉండాలంటున్నదని చెప్పారు. కానీ బీజేపీ ఫ్యూడల్ వ్యవస్థను తేవాలనుకుంటున్నదనీ, కులాలు ఉండా లంటు న్నదని అన్నారు. స్వాతంత్ర్యానికి ముందు అందరికీ ఓటు హక్కు లేదన్నారు. దేశంలో ప్రతి ఒక్కరికీ సార్వజనీన ఓటును రాజ్యాంగం కల్పించిందని గుర్తు చేశారు. అందుకే భారత్లో అధ్యక్ష తరహా పాలన కాకుండా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అమల్లో ఉందన్నారు. కానీ రాజ్యాంగ వ్యవస్థలను కేంద్రం నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. బీజేపీ జేబుసంస్థగా ఈసీ పనిచేస్తున్నదని అన్నారు. ఎన్డీయే కూటమిలో ఒక పార్టీగా ఈసీ మారిందని చెప్పారు. అందులో భాగంగానే బీహార్లో ఎస్ఐఆర్ను చేపట్టిందన్నారు. డబ్బు, కులం, మతం, అధికార యంత్రాంగం ద్వారా కాకుండా ఎన్నికల వ్యవస్థలోనే మార్పులు తెచ్చి గెలవాలని అనుకుంటున్నదని



వసంగిస్తున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు

చెప్పారు. ఓటు హక్కు కల్పించాలంటే ఆధార్, రేషన్కార్డును పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. బర్త్ సర్టిఫికెట్, పాస్పోర్టు కావాలంటున్నారని అన్నారు. దొంగ బర్త్ సర్టిఫికెట్, దొంగ పాస్పోర్టులు ఉండడం లేదా? అని ప్రశ్నించారు. దొంగ ఓట్లు వేయడం ఎప్పటినుంచో జరుగుతున్నదని చెప్పారు. అయితే సామూహికంగా ఓట్ల తొలగింపు, కొత్తగా చేరుస్తున్నదని వివరించారు. అర్హులను అనర్హులుగా ఈసీ ప్రకటిస్తున్నదని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. పౌరసత్వం వేరు, ఓటు హక్కు వేరని అన్నారు. భారత్లో నివాసం ఉంటే ఓటు హక్కు కల్పించాలని చెప్పారు. పౌరసత్వం వేరు, ఓటు హక్కు వేరని అన్నారు. భారత్లో నివాసం ఉంటే ఓటు హక్కు కల్పించాలని చెప్పారు. హిట్లర్ కూడా ఎన్నికల ద్వారానే అధికారంలోకి వచ్చి రాజ్యాంగాన్ని తొలగించారని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం కూడా అదే తరహాలో పాలన సాగిస్తున్నదని విమర్శించారు. అప్రమత్తత లేకుంటే రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మాని అమలు చేస్తుందన్నారు. రాజ్యాంగ పీఠిక నుంచి లౌకికవాదం, సోషలిస్టు పదాలను తొలగిం చాలనుకుంటున్నదని వివరించారు. కమ్యూనిస్టులంటే అమెరికా అధ్యక్షులు ట్రంప్, ఇక్కడ ప్రధాని మోడీకి భయం అని అన్నారు. భారతీయ భావాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకిక వాదాన్ని రక్షి ంచుకోవాలని పిలుపునిచ్చారు. ఇదే ఏచూరికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి నాగయ్య, టి సాగర్, ఎండీ అబ్బాస్, మల్లులక్ష్మి ౖ, బండారు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 17న వికాలాంగులకు లింబ్ ఫిట్‌మెంట్ క్యాంప్

### 780 మందికి కృత్రిమ చేతులు, కాళ్లు అందజేత

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** దివ్యాంగులు, మానవ తావాద ప్రయోజనాలకు ప్రసిద్ధిగా ఉదయపూర్‌కు చెందిన నారా యణ్ సేవా సంస్థాన్, ఆగస్టు 17న తెలంగాణ రాష్ట్రంలో దివ్యాం గులకు ఉచిత నారాయణ్ లింబ్,కాలిపర్స్ ఫిట్‌మెంట్ క్యాంప్‌ను నిర్వహించనుంది. ఈమేరకు మంగళ వారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థాన్ పబ్లిక్ రిలేషన్స్ డైరెక్టర్ భగవాన్ ప్రసాద్ గౌర్, అల్కా చౌదరి, ప్రముఖ సామాజిక కార్యకర్త జస్మత్ భాయ్ పటేల్, రిదేష్ జాగిర్దార్ ,ఆశ్రమ ఇన్‌ఛార్జ్ మహేంద్ర సింగ్ రావత్‌లు కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరం ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు చంపాపేటలోని మినర్వా గార్డెన్స్‌లో జరుగుతుందని దీనికి ముందుగా ఎంపిక చేయబడిన దివ్యాంగులకు మాత్రమే ఉచితంగా ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. నారాయణ్ సేవా సంస్థాన్ గతంలో ఏప్రిల్ 6న హైదరాబాద్‌లో ఉచిత నారాయణ్ లింబ్ కొలత శిబిరాన్ని నిర్వహించగా 1,100 మందికి పైగా రోగులు హాజరయ్యారని వారిలో ప్రమాదాల కారణంగా చేతులు ,కాళ్ళు కోల్పోయిన 780 మంది వ్యక్తులను ఎంపిక చేసి, నారాయణ్ లింబ్స్ కోసం వారి కాస్టింగ్ కొలతలు తీసుకున్నారన్నారు. ఈ శిబిరం ప్రారంభోత్సవానికి అనేక మంది ప్రముఖులను సంస్థాన్ సభ్యులను ఆహ్వానించామని సామాజిక కార్యకర్త జస్మత్ భాయ్ తెలిపారు. శిబిరానికి హాజరయ్యే వికలాంగులకు ఉచిత భోజనం అందించబడుతుందని అలాగే లింబ్ ఫిట్టింగ్స్ అందుకున్న తర్వాత, వారికి సరైన నడక శిక్షణ కూడా ఇవ్వబడుతుందని పేర్కొన్నారు.





పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రసాద్‌గౌర్, అల్కా చౌదరి, జస్మత్‌బాయ్ పటేల్, రిదేష్,మహేంద్ర తదితరులు

## ప్రపంచ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ సెయిలర్ల సత్తా

**హైదరాబాద్ ఆగస్టు 12,ప్రభాతవార్త:** హైదరాబాద్‌కు చెందిన 14 ఏళ్ల యువ సెయిలర్లు వినోద్ దండు, బద్రీనాథ్ నిరుడు ప్రపంచ వేదికపై సత్తా చాటారు. చెక్ రిపబ్లిక్‌లోని లేక్ లిప్నోలో జరిగిన ప్రపంచ చాంపియన్‌షిప్‌లో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఏడు యూరోపియన్ దేశాలు, ఆస్ట్రేలియా, భారత్ నుంచి వచ్చిన 104 బోట్లతో కూడిన అంతర్జాతీయ బృందాలను వినోద్, బద్రీనాథ్ అండర్ -17 క్యాడెట్ క్లాస్‌లో ఆశ్చర్యపరిచారు. మొత్తం 12 రేసుల్లో రెండు సింగిల్‌డిజిట్ స్థానాలను, అందులో ఒక రేసులో రెండో స్థానాన్ని కూడా సాధించారు. ఓవరాల్‌గా 14వ స్థానంలో నిలిచి ప్రశంసలు అందుకున్నారు. సికింద్రాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఈ యువకులు యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో శిక్షణ పొందారు. హెడ్ కోచ్ సుహీమ్ షేక్, మాజీ జాతీయ చాంపియన్ అయ్యాజ్ షేక్ పర్యవేక్షణలో కేవలం రెండు నెలల కఠిన శిక్షణతోనే క్యాడెట్ క్లాస్‌లో ప్రపంచ చాంపియన్‌షిప్‌కు అర్హత సాధించడం విశేషం. 2000వ సంవత్సరం వరకు భారత్‌లో బాగా ప్రాచుర్యం పొందిన అండర్17 క్యాడెట్ క్లాస్ సెయిలింగ్ బోట్‌ను సుహీమ్ కోచ్ చొరవతో ఇటీవల తిరిగి ప్రవేశపెట్టడం ఈ యువకుల విజయానికి ఒక ప్రధాన కారణమైంది. ఇది యువ సెయిలర్లకు డబుల్ హ్యాండర్ విభాగంలో నైపుణ్యాలను మెరుగుపరుచుకునే అవకాశాన్ని కల్పించింది. మాజీ జాతీయ క్యాడెట్ పుష్పరాజన్ ముత్తుఈబోట్‌ను అద్భుతమైన ఆవిష్కరణగా అభివర్ణించాడు. హెడ్ కోచ్ సుహీమ్ షేక్ కూడా ఇది మొదటిసారి సెయిలింగ్ చేసేవారికి చాలా ఉత్తమమైన బోట్ అని చెప్పారు. ప్రపంచ చాంపియన్‌షిప్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత వినోద్, బద్రీనాథ్ లు ఇప్పుడు తమ తదుపరి లక్ష్యాలపై దృష్టి సారించారు. 2026 జులైలో ఇటలీజరగబోయే తదుపరి ప్రపంచ చాంపియన్‌షిప్‌లో పతకం అందుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే, ఆసియా క్రీడల కోసం 29ఇఆర్, ఇంటర్నేషనల్ 420 వంటి పెద్ద బోట్లలో శిక్షణ పొందేందుకు సన్నద్ధమవుతున్నారు.



గెలుపొందిన వినోద్, బద్రీనాథ్

## సర్వం కోల్పోయిన బాధితులకు పరిహారం ఇవ్వాలి

**- మణికొండ బిఆర్‌ఎస్ నాయకుల వినతి**

**నార్సింగి, ఆగస్టు 12 ప్రభాతవార్త :** భారీ వర్షాల కారణంగా ఇటీవల మణికొండలో ఆలయ ప్రహారీ కూలిపోయిన ఘటనలలో నాలుగు కుటుంబాలు సర్వం కోల్పోయి రోడ్డుపాలయ్యారని, వీరికి ప్రభుత్వం తరుపున పరిహారం చెల్లించాలని బిఆర్‌ఎస్ నాయకుల బృందం మేనేజర్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు నరేందర్, ఉపేంద్రనాథ్‌రెడ్డిలు మాట్లాడుతూ ఇటీవల కూలిన ఆలయ ప్రహారీ పూర్తిగా శిథిలావస్థకు చేరకుండని, మిగిలింది కూడా ఎప్పుడు కూలుతుందోనని పక్కింటి ప్రజలు భయాందోళన చెందుతు న్నార న్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే ఆ గోడను కూల్చి ఆస్తి, ప్రాణనష్టం జరుగకుండా చూడాలని వినతిపత్రంలో కోరామన్నారు. అలాగే ఆలయ ప్రహారీగోడను మొత్తం తిరిగి నిర్మించాలని కోరినట్లు తెలిపారు. అధికారుల అశ్రద్ధ, అలసత్వం వల్లనే పురాతన ప్రహరీ కూలిందని, ఇంకా పురాతన ఇళ్లు ఎక్కడున్నాయో గుర్తించి, వాటిల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలలోకి తరలించాలని సూచించామన్నారు. వాతావరణ శాఖ భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని కోరడం జరిగిందన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బాబురావ్, మల్లేష్, సుమన్, శ్రీకాంత్, కిరణ్, భానుచందర్, షేక్ ఆరిఫ్, సుమనళిని, బాలాజీ, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.



మేనేజర్ శ్రీధర్‌కు వినతిపత్రం ఇస్తున్న బిఆర్‌ఎస్ నేతలు

## బేగంపేట ట్రాఫిక్ ఎఎస్‌ఐ శ్యామలకు రూ.10వేల రివార్డు

**బేగంపేట ఆగస్టు 12, ప్రభాతవార్త :** ఇటీవల నగరంలోని సికింద్రాబాద్ జింఖానా మైదానంలో నిర్వహించిన అథ్లెటిక్స్‌లో బంగారు,వెండి పథకాలు సాధించి సత్తా చాటిన బేగంపేట ట్రాఫిక్ ఏఎస్సై శ్యామలను హైదరాబాద్ నగర పోలీసు కమీషనర్ సీ.వీ.ఆనంద్ అభినందించారు.డిస్కస్ త్రో పోటీల్లో బంగారు పథకం ,షాట్‌పుట్ పోటీల్లో వెండి పథకాన్ని గెల్చుకున్న విషయం విదితమే.ఈ మేరకు శ్యామల సీపీని కలవగా ఆమెను అభినందించి రూ 10వేల నగదు రివార్డును అందజేసారు.ఈ సందర్భంగా శ్యామల మాట్లాడుతూ నగర పోలీసు కమీషనర్ సీ.వీ.ఆనంద్ చేతుల మీదుగా రివార్డు అందుకోవడం తనకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు.ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో జరిగే పోటీలలో పాల్గొని పథకాల సాధనకు కృషి చేస్తానన్నారు.భవిష్యత్‌లో ఇతర దేశాల్లో జరిగే పోటీల్లో పాల్గొనేందుకు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు సీపీ హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.

## అనిశెట్టి రజిత రచనలు సమాజానికి మార్గదర్శకం

**బేగంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ప్రముఖ రచయిత్రి అనిశెట్టి రజిత మరణం పట్ల ఎమ్మెల్సీ సురభి వాణీదేవి సంతాపం వ్యక్తం చేసారు. ఆమె రచనలు సమాజ చైతన్యాన్ని రగిల్చాయని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. మలిదశ తెలంగాణా ఉద్యమంలో తన చరనల ద్వారా తెలంగాణా సమాజాన్ని చైతన్యం చేసేందుకు తన వంతు పాత్ర పోషించారని అన్నారు. బహిరంగ సభల్లో ఆమె ఉపన్యాసాలు ఉద్యమం వైపు ఆకర్షితులయ్యేలా చేసాయన్నారు.ఆమె రాసిన వ్యాసాలు, పాటలు, కవితలు నేటి సమాజానికి మార్గనిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా స్త్రీ విముక్తి స్త్రీలకు సామాజిక సమానత్వం కోసం చేసిన రచనలు స్ఫూర్తి నిచ్చాయన్నారు. ఆమె ఆకస్మికంగా మరణం సాహిత్య రంగానికి తీరని లోటన్నారు.రజిత ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా ఆమె భగవంతున్ని కోరుకున్నారు.

## 15న డయాలసిస్ ప్రీమియం లీగ్

**హైదరాబాద్, ఆగస్టు 15,ప్రభాతవార్త:** కిడ్నీ సమస్యతో బాధపడుతూ డయాలసిస్ తీసుకుంటూ తీవ్ర నిరాశ నిస్పృహలతో జీవనం కొనసాగిస్తున్న రోగులలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు డయాలసిస్ ప్రీమియం లీగ్ (డీపీఎల్) పేరుతో పోటీల నిర్వహిస్తున్నట్లు కిడ్నీ నిపుణులు డాక్టర్ షోయబ్ అహ్మద్ ఖాన్ తెలిపారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉమ్మిద్ చారిటబుల్ ట్రస్ట్, ఎస్ ఏపీ కిడ్నీ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీల బ్రోచర్ వైద్యులు అమీద్ అహ్మద్ ఖాన్ మహమ్మద్ ఖాదర్, శివ కుమార్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆగస్టు 15న యూసఫ్ గూడా లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్యాడ్మింటన్, చెస్, క్యారంబోర్డ్, బాస్కెట్‌బాల్ తో పాటు క్విజ్ కాంపిటీషన్స్ వంటి పోటీలు ఉంటాయని అన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని చెప్పారు. ఆసక్తిగల డయాలసిస్ రోగులు ఉచిత రిజిస్ట్రేషన్ కోసం 9281443868 సంప్రదించాలని కోరారు.

## దెబ్బతిన్న రోడ్లకు త్వరగా మరమ్మతులు చేయాలి

**మాజీ మేయర్ మహేందర్‌గౌడ్**

**నార్సింగి, ఆగస్టు 12 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో వర్షాలకు పాడైపోయిన రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేయాలని మాజీ మేయర్ మహేందర్‌గౌడ్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కోరారు. ఎమ్మెల్యే బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కమీషనర్ శరత్‌చంద్రకు ఫోన్ చేసి ప్రజలు ఇబ్బందులు పడుతున్న రోడ్లకు వేగంగా మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం కమీషనర్ శరత్‌చంద్ర, డిఇఇ యాదయ్య, మాజీ మేయర్ మహేందర్‌గౌడ్‌లు కార్పోరేషన్ పరిధిలోని ద్వారకానగర్, బ్యాంక్ కాలనీ, యాదవమిత్ర కాలనీ, షిర్డి సాయిబాబా కాలనీ, వికాస్‌నగర్, ప్రశాంత్‌నగర్ కాలనీ, సూర్యోదయ కాలనీ, బాలాజీ నగర్, బృందావన్ కాలనీలోని రోడ్లను పరిశీలించారు. ఈ రోడ్లపై మరమ్మత్తు చేయాల్సిన ప్రాంతాలను గుర్తించి, కొలతలు కూడా తీసుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ పాడైన రోడ్లను గుర్తించి, కొలతలు తీసుకున్నామని, ఎస్టిమేట్లు వేసి త్వరలోనే నిధులు మంజూరు చేసి, పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. మహేందర్‌గౌడ్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లన్నీ కంకర తేలి, గోతులు పడి ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే అధికారులకు ఫోన్ చేసి, ఎస్టిమేట్లు చేయాలని ఆదేశించారని, అధికారులు స్పందించి వేగంగా రోడ్ల కొలతలు తీసుకున్నారని తెలిపారు. ప్రజల సమస్యలపై వేగంగా స్పందించే గుణం ఉన్నందుననే వరుసగా నాలుగోమారు రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు ప్రకాశ్‌గౌడ్‌ను తమ ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారన్నారు. ఎమ్మెల్యే స్పందన పట్ల కాలనీల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మహేందర్‌గౌడ్ తెలిపారు.

ఫొటోరైటప్: మేళాను పరిశీలిస్తున్న డిఇఓ విజయ కుమారి

## బాలికల పాఠశాలలలో టిఎల్‌ఎం మేళా

**అల్వాల్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** ఓల్డ్ అల్వాల్‌లోని జడ్‌పిహెచ్‌ఎస్ బాలిక పాఠశాలలలో ఏర్పాటు చేసిన టిఎల్‌ఎం మేళాను డిఇఓ విజయ కుమారి మంగళవారం పరిశీలించారు. 19 పాఠశాలలు నుంచి మొత్తం 43 మంది ఉపాధ్యాయులు వివిధ అంశాలుపై రూపొందిన వాటిని ప్రదర్శించడం జరిగింది. ఉపాధ్యాయులను అభినందించిన డిఇఓ విద్యార్థులకు ఆదర్శప్రాయులుగా నిలిచారని కొనియాడారు. ఉపాధ్యాయుల క్రియాశీలతను రేపటి పౌరులు ఆదర్శవంతంగా తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలికల పాఠశాల హెచ్‌ఎం సునిత, బాలుర పాఠశాల హెచ్‌ఎం రమాదేవి ఎఫ్‌ఎల్‌ఎన్ మేడ్చల్ జిల్లా ఆర్‌పిలు లక్ష్మీ, రమాదేవి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సిటీలో దొంగలు బాబోయ్

(మొదటి పేజీ తరువాయి)

గ్రేటర్ సిటీలోని మూడు కమిషనరేట్ల పరిధిలో రాత్రి పూట పెట్రోలింగ్ నిర్వహించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం వీఐపీలు, రాజకీయ నాయకులు, పోలీసు ఉన్నతాధికారులుండే ప్రాంతాల్లో మినహా బస్తీలు, సిటీ శివారు ప్రాంతాల్లో నిఘా పెట్టడం లేదని ప్రజలు బహాటంగానే చర్చించుకుంటున్నారు. వరుసగా చోరీలు, చైన్ స్నాచింగ్‌లు జరిగినప్పుడే పోలీసులు తెగ హడావిడి చేస్తుంటారని.. తర్వాత మళ్లీ షరా మామూలే అన్నట్లు నడుచుకుంటారని విమర్శిస్తున్నారు. మూడు కమిషనరేట్ల పరిధిలో ప్రతి పోలీస్‌స్టేషన్‌కు రెండు పెట్రోలింగ్ వాహనాలు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో పెట్రోలింగ్ వాహనంలో ఒక హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుళ్లు డ్యూటీలో ఉంటారు. రాత్రి 11 గంటల నుంచి తెల్లవారు జామున 5 గంటల వరకు తమ పరిధిలోని ఏరియాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలి. డయల్ 100కు వచ్చే కాల్స్‌తో పాటు స్టేషన్‌కు వచ్చే ఎమర్జెన్సీ కాల్స్‌కు స్పందిస్తూ 10 నిమిషాల వ్యవధిలో స్పాట్‌కు చేరుకోవాలి. పీఎస్ పరిధిలోని హాట్ స్పాట్స్, చోరీలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో సైరన్ వేసుకొని గస్తీ నిర్వహించాలి. పెట్రోలింగ్‌కు వచ్చినట్టు స్థానికుల నుంచి పాయింట్ బుక్‌లో ఎంట్రీ చేసుకోవాలి. కానీ, నైట్ డ్యూటీలో ఉండే సిబ్బంది పెట్రోలింగ్‌కు బదులు పీఎస్‌లోనే నిద్రపోతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒక వేళ పెట్రోలింగ్‌కు వెళ్లిన కేవలం నిమిషాల వ్యవధిలోనే తిరిగి పీఎస్‌కు చేరుకోవడమో లేదా ఏదైనా పబ్లిక్ ప్లేస్‌లో వాహనం పెట్టుకొని కూర్చోవడమో చేస్తున్నారనే విమర్శలు కోకొల్లలు.

## వరద ముంపునకు శాశ్వత పరిష్కారం

**ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి**

**అల్వాల్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** వర్షాలు నేపథ్యంలో ముంపునకు గురువుతున్న ప్రాంతాలుపై సమగ్ర నివేదిక రూపొందించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులను కోరారు. మంగళవారం వెంకటాపురం డివిజన్ పరిధిలోని మానస సరోవర్, కమలాలయ ఎన్‌క్లేవ్, వాసవి గ్రాండ్ విస్టా, ఎలిగెంట్ క్లౌ తదితర ప్రాంతాలులో స్థానిక కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్‌తో కలిసి ఎమ్మెల్యే పాదయాత్ర చేశారు. ఇటీవల వారం వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు అపార్ట్‌మెంట్‌లు సెల్లార్‌లు జలమయం అవడం, వరద నీటితో రోడ్లు, డ్రైనేజీలు ముంపుకు గురువుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ఆయా ప్రాంతాలను పరిశీలించారు.


తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

సంక్షిప్త టెండర్ ప్రకటన: No. 34/EE. Div. No.9/GHMC/2025-26
తేది: 12.08.2025

నిట్ నం. పైన పేర్కొన్నది. పని యొక్క వివరణ: నిర్వహణ పనులు (15) నం.లు. అంచనా సొమ్ము: రూ.64.70 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: ప్రారంభ తేదీ: 13.08.2025 ఉ.11.00గం. స్వీకరణకు చివరి తేదీ, సమయం: 19.08.2025 ఉ.11.00గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నం.: శ్రీ జి. హరికిషోర్ 9849906768

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-9, CRZ, GHMC.

DIPR.NO.6373-PP/CL/ADVT/1/2025-26 తేదీ: 12.08.2025



వార్త VAARTHA CLASSIFIEDS

SITUATION VACANT

★ Vacancy for the post of Headmistress at Air Force School Hakimpet (Primary School). Check mandatory qualifications on www.afschoolhak.blogspot.com. Resume with certificates to be sent on afschoolhakimpet@gmail.com. Last date: 28 Aug 2025. Contact - 8500400512.

(Ro.No. 18221)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT: L. B. NAGAR
O.S.No. 713 OF 2025

Between:
1. Smt. Arikarevula Durga Vani, W/o Late A. Venkata Krishna Rao, Aged about 58 years, Occ: House Wife.
2. Ms. Chiruvolu @ Arikarevula Sai Lakshmi Manozna, W/o Vamsi Manoj, D/o Late A. V.Krishna Rao, Aged about 34 years, Occ: Pvt. Employee Presently residing at Texas, USA.
Rep. by her SPA Holder Smt. A. Durga Vani Plaintiff No.1 herein
3. Ms. Arikarevula Deepika, D/o Late A. V. Krishna Rao, Aged about 32 years, Occ: Pvt. Employee.
4. Sri. Arikarevula Ashish Rao, S/o Late A. V. Krishna Rao, Aged about 28 years, Occ: Pvt. Employee,
All are permanent R/o H. No. 2-4-836, Flat No.404, Swathi Niwas, Road No. 1, New Nagole, Hyderabad, Medchal Malkajgiri District
... Plaintiffs
And
The Tahsildar, Uppal Mandal& Another
...Defendants
To
All concerned
Please take notice that the above-named Plaintiffs had filed a suit to declare them as Legal Heirs of Late ARIKAREVULA VENKATA KRISHNA RAO, S/O A. SRI RAM MURTHY and the same is posted to 01-09-2025. Any person/s having objections may appear before the above-named court at 10.30 am on the said date either in person or through an Advocate, failing which the matter will be heard ex-parte and orders will be passed on merits. Hence this notice.
// BY THE ORDER OF THE COURT//
GOTURU KRISHNA RAO
TS/1838/2005
SMT. A. ANITHA
Advocates
Plot No. 297, Road No.11, Vasavi Colony, SRK Puram, HYDERABAD - 500 102



IN THE COURT OF HON'BLE I SENIOR CIVIL JUDGE:: City Civil Court Hyderabad District At: Hyderabad
S. O.P. NO: 75 Of 2024
Between:
EDLA ARJUN PREM KUMAR & OTHERS
..Petitioners 1 to 7
And
THE MAX LIFE INSURANCE COMPANY LIMITED & OTHERS
...Respondents 1 to 9.
To: HDFCSL (Respondent no:2)
That the above named Petitioners are filed the above suit for Succession to declare them as Successors of deceased Late EDLA ARJUN PADMA KUMAR who died intestate Dated 03.11.2023 Against you and others, said suit is posted on 02.09.2025 for objections. If any person or persons is/are having any objections may appear before the Hon'ble Court on dtd 02.09.2025 at 10:30 AM. Either in person or through an Advocate. Failing which the matter will be decided as per law in your Absence.
//By Order of the court//
Advocate on record of the suit:
Sd/- Y. Bharath
Advocate
Ho.No.2-81/59/43, Dwarakanagar Phase 1, Chengicherla, Hyderabad 500098,
Ph: 9618214652
Email: ybharath716@gmail.com



IN THE COURT OF HON'BLE I SENIOR CIVIL JUDGE:: City Civil Court Hyderabad District At: Hyderabad
S. O.P. NO: 75 Of 2024
Between:
EDLA ARJUN PREM KUMAR & OTHERS
..Petitioners 1 to 7
And
THE MAX LIFE INSURANCE COMPANY LIMITED & OTHERS
...Respondents 1 to 9.
To: Apeksha Ekbote (Respondent no:5)
That the above named Petitioners are filed the above suit for Succession to declare them as Successors of deceased Late EDLA ARJUN PADMA KUMAR who died intestate Dated 03.11.2023 Against you and others, said suit is posted on 02.09.2025 for objections. If any person or persons is/are having any objections may appear before the Hon'ble Court on dtd 02.09.2025 at 10:30 AM. Either in person or through an Advocate. Failing which the matter will be decided as per law in your Absence.
//By Order of the court//
Advocate on record of the suit:
Sd/- Y. Bharath
Advocate
Ho.No.2-81/59/43, Dwarakanagar Phase 1, Chengicherla, Hyderabad 500098,
Ph: 9618214652
Email: ybharath716@gmail.com

## అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కార్పొరేటర్



**మల్కాజిగిరి ఆగస్టు12,ప్రభాతవార్త :**
ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని దొడ్ల బస్తీ అంగన్వాడి కేంద్రాన్ని కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ డిప్యూటీ కమిషనర్ జాతీయ సుల్తానా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రానికి మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని మంచినీటి సదుపాయం కల్పించాలని పవర్ బోర్ రిపేరింగ్ చేయించాలని అంగన్వాడి కేంద్రం మరమ్మతుల కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, ఎ.ఎం.హెచ్.ఓ మంజుల, డి ఈ లౌక్య, ప్రాజెక్ట్ అధికారి మల్లికార్జున్ ఏ ఈ దివ్య జ్యోతి, వాటర్ వర్క్స్ మేనేజర్ నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ రజనీకాంత్, నాయకులు సత్యమూర్తి, సత్యనారాయణ, ములుగు శ్రీనివాస్, అరుణ్, రత్న భూషణ్, రామకృష్ణ, స్థానికులు కర్ణం గోపి వెంకటేష్ వినయ్ కుమార్ రాము విందు రాజు, శ్రీనివాస్, అంగడి అంగన్వాడి కేంద్రం చంద్రకళ, హేమలత, భారతమ్మ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి: ఎమ్మెల్యే బలాల



ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేసిన ఎమ్మెల్యే బలాల ,చిత్రంలో సంఘం జాతీయ అధ్యక్షుడు కాటేపల్లి రాజేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షుడు చెవ్వ కొండయ్య తదితరులు

**మలక్ పేట ,ఆగస్టు 12, ప్రభాతవార్త:**
విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని మలక్ పేట నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. ముసారంబాగ్ కృష్ణ తులసి నగర్ లోని వీరభద్రియ(వీర ముష్టి) కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే బలాల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పదవ తరగతి ఇంటర్ తదితర పరీక్షలలో ఉత్తమ ప్రతి కనబరిచిన వీరభద్ర సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు ఎమ్మెల్యే బలాల ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి విద్య ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణ, అంకుటిత దీక్షతో తమ లక్ష్య సాధన కోసం కృషి చేయాలని తెలిపారు. వీరబద్రియ సంఘం జాతీయ అధ్యక్షుడు కాటేపల్లి రాజేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షుడు చెవ్వ కొండయ్యలు మాట్లాడుతూ తమ సంఘం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షులు బిక్షపతి, నాయకులు పోచయ్య ,విజయ్ చందర్, చిత్తరంజన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రెడ్డి ఉమెన్స్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం



తెలంగాణ రెడ్డి ఉమెన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు పద్మా రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలతను సన్మానిస్తున్న ఏనుగు సుదర్శన్ రెడ్డి, అమర్ సింగ్ ,నారాయణ్ రెడ్డి ,ప్రభాకర్ రెడ్డి తదితరులు

**మేడిపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త ;** పీర్జాదిగూడలో తెలంగాణ రెడ్డి ఉమెన్స్ అసోసియేషన్ సమావేశం సంగం హోటల్ లో జరిగింది. నూకల పద్మ రెడ్డి తెలంగాణ రెడ్డి ఉమెన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. శ్రీలత రవీందర్ రెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా అధ్యక్ష పదవికి ఎన్నికయ్యారు. ముఖ్య అతిథులుగా బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూముకుంట లక్ష్మీ ప్రసన్న శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగేటి ప్రభాకర్ రెడ్డి, మేడిపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థాన డైరెక్టర్ తావిటి ప్రశాంత్, నవీన్ సాగర్, కపిల్ దేవ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి : కార్పొరేటర్



నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులతో కార్పొరేటర్

**హయత్ నగర్, ఆగస్టు 12 ప్రభాతవార్త:**
విద్యార్థులు చిన్నప్పటి నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని హయత్ నగర్ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి అన్నారు. సూర్య నగర్ కాలనీలోని నారాయణ ఒలింపియాడ్ పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన ఇన్వెస్టిట్యూర్ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు అంకితభావం, క్రమశిక్షణతో చదివి భవిష్యత్ కార్యాచరణ రూపొందించు కోవాలని పిలుపుని చ్చారు . ముఖ్యంగా సత్ప్రవ ర్తనతో ఉన్నతమైన ఆలోచనలతో ఎంచుకున్న రంగాలలో పురోగ మించాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన విద్యార్థి నాయకులతో నిర్వహించిన ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని వారిని అభినందించారు. కార్యక్రమంలో నారాయణ పాఠశాల జీఎం. గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్ర బాబు, ప్రిన్సిపల్ లావణ్య రెడ్డి, మానస, ఆర్ అండ్ డి హెడ్స్ శివరం జని, మహేశ్వరి మరియు మీనా , కోఆర్డినేటర్ సుజన్ రాథోడ్, దివ్య , ప్రియాంక పాల్గొన్నారు.

# ముసారాంబాగ్ బ్రిడ్జి వద్ద బారికేడ్ల ఏర్పాటు

- రాకపోకలు నిలిపివేత
-మూసారంబాగ్ బ్రిడ్జిని తాకిన వరద నీటి ప్రవాహం



మూసారంబాగ్ మూసి బ్రిడ్జి వద్ద రాకపోకలు నిలిపివేసి బారికేడ్లను ఏర్పాటు చేసిన దృశ్యం



ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ నది దృశ్యం

**మలక్ పేట ,ఆగస్టు 12, ప్రభాతవార్త:**
భారీగా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో ముసారాంబాగ్ బ్రిడ్జి వద్ద బారికేడ్లను ఏర్పాటు చేసి రాకపోకలు నిలిపివేశారు. గత కొద్ది రోజులుగా నగరంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మూసి నదిలో వరదనీటి ప్రవాహం ఉధృతంగా ఉంది. వర్షాల మూలంగా హిమాయత్ సాగర్ గేట్లను ఎత్తివేయడంతో మూసిలో వరద నీటి ప్రవాహం మరింత తారాస్థాయికి చేరుకుంది. పెద్ద ఎత్తున మూసీ నదిలో వరద నీరు వచ్చి చేరడంతో నీటి ప్రవాహం తీవ్రంగా ఉండడంతో పాటు నీటి ప్రవాహం మూసారంబాగ్ బ్రిడ్జిని తాకుతూ ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ముందస్తు జాగ్రత్తలలో భాగంగా ముసారాంబాగ్ మూసి బ్రిడ్జి వద్ద రాకపోకలను పూర్తిగా నిలిపివేసి మూసి బ్రిడ్జి కి ఇరువైపులా బారికేడ్లను ఏర్పాటు చేసి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. మూసి బ్రిడ్జిపై పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించే పనిని చేపట్టారు.

## ఘనంగా రాఘవేంద్ర స్వామి 354వ ఆరాధన ఉత్సవాలు

**ఉప్పల్ ఆగస్టు 12 ప్రభాతవార్త:**
రామంతాపూర్ గణేష్ నగర్ లోని శ్రీ రాఘవేంద్ర స్వామి దేవాలయంలో శ్రీశ్రీశ్రీ రాఘవేంద్ర స్వామి 354వ ఆరాధన ఉత్సవా లను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు, కాలేరు జై నవీన్, పవన్, కాంగ్రెస్ నాయకులు తోఫిక్ , ఆకారపు అరుణ్, కంది శ్రవణ్ రెడ్డి, గరిక సుధాకర్, రాఘవేంద్రస్వామి మఠం మేనేజర్ ప్రకాష్, విచారణకర్త బండి వినయ్ , ఏం. రమేష్ , గురు రాజా ,విజయ్ విట్టల , శ్రీనివాస్ దేశాయ్ ,అనుమేష్ కులకర్ణి ,కేశవ్ ,బార్తెస్ తదితరులు పాల్గొన్నారు.



## వరదనీటి కాలువలలో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలి : కల్లెం నవజీవన్ రెడ్డి



చెత్త తొలగింపు పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్.

**హయత్ నగర్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** వరద నీటి కాలువలలో చెత్త, చెదారాలు వేయడం వల్ల వర్షపు నీరు ప్రవాహానికి అడ్డు పడుతోందని ప్రజలు కాలువల్లో చెత్త వేయ రాదని హయత్ నగర్ కార్పొరేటర్ కల్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధి శుభోదయ కాలనీలో వరద నీటి కాలువ వద్ద చెట్లు మరియు చెత్తా,చెదారం చేరి వర్షపు నీటి ప్రవాహానికి అడ్డుగా మారుతోందని స్థానికులు కార్పొరేటర్ కు ఫిర్యాదు చేసారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ వరదనీటి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని... చెత్తను వేసేవారిపై చర్యలు తీసుకోవాలని హైడ్రా సిబ్బందికి సూచించారు. ఈ క్రమంలో మంగళవారం హైడ్రా సిబ్బంది వరద నీటి కాలువ వద్ద ఉన్నటువంటి చెత్తాచెదారాన్ని జేసీబీ సహాయంతో తొలగించడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉగాది ఎల్లప్ప, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు నర్సింహా పాల్గొన్నారు .

## సిసి రోడ్డు పనులు పర్యవేక్షించిన కార్పొరేటర్



చిల్కానగర్ డివిజన్‌లో సిసి రోడ్డు పనులు పరిశీలించిన కార్పొరేటర్ బన్నాల గీత

**ఉప్పల్ ఆగస్టు 12 ప్రభాతవార్త:**
చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి అధికారులు మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి రాఘవేంద్ర నగర్ కాలనీలో సుమారు 17 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని, కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని, కాలనీలో ఉండే ప్రజలకు నిర్మాణ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని, నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి జాప్యం జరిగిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ కోకొండ, కోకొండ జగన్, బాలకృష్ణ గౌడ్, శ్యామ్, బీరప్ప గడ్డ బాలు, బంటి గౌడ్, రాఘవేంద్ర నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, సభ్యులు రవి వర్మ, కృష్ణారెడ్డి, భాస్కరరావు, సత్యనారాయణ, గౌసుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులకు భయపడేది లేదు



హౌస్‌అరెస్టులో ఉన్న కార్పొరేటర్, బిజెపి నాయకులు

**ఎల్.బి.నగర్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** పోలీసులో అక్రమంగా అరెస్టు చేసే నిర్బంధిస్తే భయపడే ప్రసక్తి లేదని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ పేర్కొన్నారు. బంజారాహిల్స్ పెద్దమ్మతల్లి కుంకుమార్చన కార్యక్రమానికి బయలుదేరిన కొత్తపేట డివిజన్ మహిళా నాయకులు, కార్పొరేటర్ ఇతరులను మంగళవారం పోలీసులు హౌస్‌అరెస్టు చేశారు. బంజారాహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయం కూల్చివేతకు నిరసనగా కుంకుమార్చన కార్యక్రమానికి వెళ్తున్న వారిని అరెస్టు చేయడం అమా నుషమని కార్పొరేటర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ దేవాలయాల మీద జరుగుతున్న దాడులను ప్రతిఘటి స్తూనే హిందూ ధర్మ పరిరక్షణకై మహిళలు పోరాటం చేస్తా రన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మంచి రాజేష్, కాటా విజయగౌడ్, వైజయంతి, లావణ్య, పింకీసింగ్, స్వర్ణ, సుందర్‌నారాయణ, వెంకట్‌రెడ్డి, తోట మహేందర్‌యాదవ్, శ్రీనివాస్, గట్టు మహేష్‌కుమార్ పాల్గొన్నారు.

## ఉప్పల్ నూతన ఇన్స్‌పెక్టర్‌గా భాస్కర్



ఇన్స్ పెక్టర్ భాస్కర్

**నాచారం, ఆగస్టు 12 ప్రభాతవార్త :**
ఉప్పల్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్ పెక్టర్‌గా కె. భాస్కర్ మంగళవారం పదవీ భాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్స్ పెక్టర్ గా పనిచేసిన ఎలక్షన్ రెడ్డి సీపి ఆఫీస్‌కు అటాచ్ చేయగా ఆయన స్థానంలో కె. భాస్కర్ భాధ్యతలు తీసుకున్నారు. 2002 బ్యాచ్‌కు చెందన వారు.

## ఎల్ఓసీ చెక్కు అందజేసిన కార్పొరేటర్ పన్నాల



ఎల్ఓసీ ప్రత్రాలు అందజేస్తున్న కార్పొరేటర్ పన్నాల

**నాచారం, ఆగస్టు 12 ప్రభాతవార్త :** మల్లాపూర్ డివిజన్ భవాని నగర్‌కు చెందిన డి.శ్రీలత గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. నిరుపేద అయిన ఆమె కుటుంబ సభ్యులు కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డిని ఆశ్రయించారు. అందుకు వెంటనే స్పందించిన కార్పోరేటర్ పన్నాల ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో రూ. 2.20లక్షల ఎల్ఓసీ పత్రాన్ని మంళవారం లబ్దిదారులైన ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు.

## బిజెపి అధ్యక్షులు రాంచందర్ రావు హౌజ్ అరెస్టు



బీజేపీ అధ్యక్షులు రాంచందర్‌ను బయటకు వెళ్లకుండా ఉన్న పోలీసులు

**నాచారం, ఆగస్టు 12 ప్రభాతవార్త :** ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు బిజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావును తార్నాకలోని ఆయన నివాసంలో మంగళవారం హౌజ్ అరెస్టు చేశారు. ఇటీవల బంజారా హిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని పెద్దమ్మ గూడి కూల్చివేతపై హిందు సంఘాలు ఆందోళనలు చేస్తున్నాయి. ఈ క్రమంలో పెద్దమ్మగుడి వద్ద కుంకుమార్చనకు హిందు సంఘాల పిలుపు నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యాయి. ఇందులో భాగంగా ఆయనను ముందస్తుగా హౌజ్ అరెస్టు చేశారు.

## ఉప్పల్ రహదారి సమస్య పరిష్కారం : ఎంపిఆర్



**ఉప్పల్ ఆగస్టు 12 ప్రభాతవార్త:**
ఉప్పల్‌లో ప్రధాన రోడ్డు సమస్య పరిష్కారం కానుంది. గుంతలు పడ్డ రహదారితో ప్రజల ఇబ్బందులు తొలగిపోనున్నాయి. రోడ్డు నిర్మాణం, అభివృద్ధి, మరమ్మతు పనుల విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ గా తీసుకోవడంతో ఈ సమస్యకు పరిష్కారం లభించింది. రేపటి నుంచే రోడ్డు పనులను సమన్వయంతో చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని ఆర్ అండ్ బి, జీహెచ్ఎంసి అధికారులను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఉప్పల్ రోడ్ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. వీరిద్దరూ కూడా సానుకూలంగా స్పందించారు. పరమేశ్వర్‌రెడ్డి సోమవారమే ఈ రోడ్డును జీహెచ్ఎంసీకి అప్పగించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరడంతో సానుకూలంగా స్పందించిన విషయం తెలిసిందే. మంత్రి వెంకటరెడ్డి ఆదేశాలతో జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ రహదారిని నిర్మించేందుకు ఒకే చెప్పారు. మంగళవారం పరమేశ్వర్‌రెడ్డి ఆర్ అండ్ బీ చీఫ్ ధర్మారెడ్డిని సైతం కలిసి ఉప్పల్ రోడ్డు విషయాన్ని వివరించారు. ఎలివేటెడ్ కారిడార్‌తో సంబంధం లేకుండా రోడ్డు నిర్మాణం, అభివృద్ధి, మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని కోరారు. దీంతో ధర్మారెడ్డి సైతం పనులను చేపట్టేందుకు ఒకే చెప్పారు.

## హర్ ఘర్ తిరంగాను విజయవంతం చేయాలి : కార్పొరేటర్ శ్వేత



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ శ్వేత

**సైదాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త:**
హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బిజెపి అధిష్టానం పిలుపు మేరకు ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి మంగళవారం డిఎస్ నగర్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కడిగి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్వేత మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగాలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జండాను ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్నె శ్రీనివాసరావు, రేణుక ముదిరాజ్, గిరిధర్‌రెడ్డి, ప్రశాంత్, రాజశేఖర్‌రెడ్డి, రమేష్, బాలు, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం : కార్పొరేటర్



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్ రెడ్డి

**సైదాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిటవరమని లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సాయినగర్ కాలనీకి చెందిన నాగేశ్వర్‌రావు మెకాలి నొప్పితో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయిం చుకున్నాడు. అనంతరం కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి సహకారంతో సిఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.60 వేలు మంజూరయ్యాయి. సదరు చెక్కును మంగళవారం వార్డు కార్యాలయంలో నాగేశ్వర్‌రావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సైదాబాద్‌లో బిజెపి నాయకుల హౌజ్ అరెస్ట్



సుభాష్ చందర్జీని హౌజ్ అరెస్టు చేసిన పోలీసులు

**సైదాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కాలనీలో ని పెద్దమ్మ తల్లి దేవాలయంలో కుంకుమార్చన చేయడానికి హిందూ సంఘాలు పిలుపు ఇవ్వడంతో పోలీసులు బిజెపి నాయకులను హౌజ్ అరెస్టు చేశారు. సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్తకాపు రవీందర్ రెడ్డి, నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీలను పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా హౌజ్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొత్తకాపు అరుణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్తకాపు రవీందర్ రెడ్డి, నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీలు మాట్లాడుతూ అమ్మవారి దేవాలయంలో కుంకుమార్చన చేయడానికి అనుమతించక పోవడం దారుణమని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

## మొక్కలు నాటి వాటిని రక్షించాలి : ఎమ్మెల్యే



మొక్కలు నాటుతున్న సుధీర్‌రెడ్డి, మహేష్‌యాదవ్

**ఎల్.బి.నగర్, ఆగస్టు 12 ప్రభాతవార్త:**
ప్రతిఒక్కరూ విధిగా మొక్కలు నాటడంతో పాటు వాటిని రక్షించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. చైతన్యపురి డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట మహేష్‌యాదవ్ ఆధ్వర్యంలో ప్రభాస్‌నగర్ కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మహేష్ యాదవ్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నేను మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రకృతిని మనం కాపాడితే అది మన కు ఆరోగ్యకరమైన వాతావరణం అందజే స్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జిన్నారం విట్టల్‌రెడ్డి, జీవి.సాగర్‌రెడ్డి, పార్టీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ప్రవీణ్‌చారి, హరీష్, సాయి పాల్గొన్నారు

## 16వ తేదీ నుంచి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



రంగ నరసింహకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న నిర్వాహకులు

**ఎల్.బి.నగర్, ఆగస్టు 12 ప్రభాతవార్త:**
త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్ ప్రభాస్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో 11 రోజులపాటు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు త్రైత సిద్ధాంతం ప్రబోధసేవా సమితి ఇందూ జ్ఞానవేదిక హైదరాబాద్ కమి టీ అధ్యక్షుడు గిరి పేర్కొన్నారు. శ్రీ కృష్ణజన్మాష్టమి వేడుకలకు సంబం ధించిన ఆహ్వాన పత్రాలను డివిజన్ కార్పొరేటర్ రంగ నరసింహాగుప్తా, చైతన్యపురి ఎస్సై భద్రయ్య, రామచంద్రారెడ్డి, కాలనీవెల్ఫేర్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ లక్షణాచారి కాలనీవాసులకు ఆయన ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 16 నుండి 26 తేదీ వరకు 11 రోజుల పాటు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. చివరి రోజు 26 తేదీన స్వామివారి భారీ ఊరేగింపు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహాచారి, కుమార్, చంద్రశేఖర్, మధు పాల్గొన్నారు.

## పేద ప్రజలను మోసం చేసిన నాగరాజుకు రిమాండ్

**మేడిపల్లి ,ఆగస్టు 12 ప్రభాతవార్త :**
డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పిస్తానని చెప్పి డబ్బులు వసూలు చేసిన వ్యక్తిని రిమాండ్ చేసిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... పీర్జాదిగూడ అమృత కాలనీ కి చెందిన వెలిసెటి నాగరాజు అతను పేద ప్రజలకు గవర్నమెంట్ డబల్ బెడ్ ఇండ్లు ఇప్పిస్తానని నమ్మించి వాళ్ళ దగ్గరి నుండి పెద్ద మొత్తం లో డబ్బులు వసూలు చేసి వాళ్లకు డబ్బులు తిరిగి ఇవ్వకుండా, ఇండ్లు ఇప్పించకుండా మోసం చేసినందుకు బాధితులు మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నాగరాజును రిమాండ్ కు తరలించడం జరిగిందని సీఐ గోవిందరెడ్డి తెలిపారు.